

రైతుల నిరీక్షణ ఫలితమే

సిద్ధాపురం ఎత్తిపోతల పథకం

సెంటర్‌స్ప్రెడ్‌లో..

మనం కర్నూలు

ఆదివారం | 7 | జనవరి | 2018 | పేజీలు : 16

ముఖ్యమంత్రి గారు.. మా మొర వినండి...



నేడు సీఎం చంద్రబాబు రాక.. అటకెక్కిన హామీలు..

- టూరిజం మంత్రి ఉన్నా... అభివృద్ధి సున్న..
- శంకుస్థాపనలకే పరిమితమైన పారిశ్రామిక వాడ
- శంకుస్థాపనకు నోచుకోని క్యాన్సర్ సూపర్‌స్పెషాల్టీ ఆసుపత్రి
- విడుదల కాని ప్రత్యేక ప్యాకేజీ నిధులు
- గుండ్రేవులకు సర్వే కూడా కరువే..

కర్నూలు ప్రతినిధి, మనంన్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకి జిల్లాపై ఎంతో ప్రేమ ఉన్నట్లు పదే పదే కర్నూలు పర్యటనకు వస్తునే ఉన్నారు. అయితే జిల్లాకు మాత్రమే ఆయన చేసింది శూన్యమని జిల్లాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర విభజన తరువాత మొదటి సారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మొదటి రాజధాని కర్నూలు నగరంలో ఘనంగా నిర్వహించారు. అ సమయంలో రాజధాని తరహాలో కర్నూలు జిల్లాను అభివృద్ధి చేస్తామని సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత మొదటి హామీగా ఇచ్చారు. అలాగే ఇదే సభలో 47 హామీలు ఇవ్వటం జరిగింది.

అందులో కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్‌కు మొదటి రాజధానిగా ఉండేదని.. అలాంటి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత నా భుజాలపై వేసుకుంటానని సిఎం హామీ చేసి జిల్లా ప్రజల్లో ఊరట కలిగించారు. జిల్లాలో ట్రిబుల్ ఐఐటి, పారిశ్రామిక వాడ, ఓర్వకల్లులో విమానాశ్రయం, మిగతా 2లో...

ప్యాలకుర్తి గ్రామంలో..

మంచి నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.ఈ కృష్ణమూర్తి



కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

కర్నూలు, జనవరి 05, మనంన్యూస్ః ప్యాలకుర్తి గ్రామంలో మంచి నీటి సమస్య శాశ్వతంగా పరిష్కరిం చేందుకు ప్రణాళిక సిద్ధం చేసామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.ఇ కష్ణమూర్తి తెలిపారు. శనివారం కోడుమూరు మండలంలో ప్మాలకుర్తి గ్రామంలో నిర్వహించిన 5వ విడుత జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కర్నూలు పార్లమేంట్ సభ్యూలు బుట్టా రేణుక, కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ, జిల్లా కలెక్టర్ సత్యనారాయణ తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మౌళి సదుపాయల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. 8 వేల మంది జనాభవున్న ప్యాలకుర్తి గ్రామంలో త్రాగునీటి సమ స్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు 300 కోట్లతో కొత్త పైపులైన్ ద్వారా నీటి సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమం దొహతపడు తుందన్నారు. ఈ సభలో కొత్తగా 67 మందికి రేషన్‌కార్డులు, మిగతా 2లో...



(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

మంచి నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

42 మందికి నూతన పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. ఆ గ్రామంలో వసతులు కల్పిస్తానని, గ్రామ ప్రజలు ఎది అడిగా చేసేందుకు సిద్ధంగా వున్నాను అని తెలిపారు. ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొ వాలన్నారు. పార్లమేంటు సభ్యు లు బుట్టా రేణుక మాట్లాడుతూ.. పైలెట్ ప్రాతిపదికన నీటి సమస్య లను పరిష్కరించేందుకు తాను కృషిచేస్తాన న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత జన్మభూమిలో స్వీకరించిన ధరఖాస్తులకు ఈ జన్మభూమిలో పరిష్కారం చూపడంతో పాటు సమస్యలపై నూతన ఆర్టీలు కూడా స్వీకరిస్తున్నామన్నారు. గ్రామంలో 494 మరుగుదొడ్ల మంజూరు గాను 432 మంది నిర్మించుకున్నారని మిగిలినవి కూడా త్వరితగతిగా పూర్తిచేస్తామన్నారు. మంచినీటి సమస్యల పరిష్కరం కోరకు సంబంధించిన గాజులదిన్నె ప్రాజెక్టు నుండి నీరందిచేందుకు రెండు నెలలో ప్రారంభమవుతాయ న్నారు. అనంతరం లబ్దిదారులకు రేషన్ కార్డులు పెన్షన్లు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ అధికారి మల్లికార్జున, నోడల్ అధికారి భాస్కర్ రెడ్డి, డియంహెచ్ఓ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే


సమావేశంలో మాట్లాడుతున్న బుట్టా రేణుక

కార్మికుల కడుపు కాలుస్తున్న జిల్లా అధికారులు

కర్నూలు, జనవరి 06, మనంన్యూస్ః కార్మికుల కడుపు కాలుస్తున్న జిల్లా అధికారులు అని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు జె. చంద్ర శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజులు నుండి ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటి గార్డులు దీక్షలు చేపడుతున్న జిల్లా కలెక్టర్ వారి సమస్యకు ఎలాంటి పరిష్కరాం చూపించడంలేదరు అని వారు విమర్శించారు. ఆసుపత్రిలో పని చేసిన సెక్యూరిటి గార్డులకు గత 8 నెలల నుండి జీతాలు చెల్లించ డం లేదు అని, వారి కడుపు కోడుతున్న అధికారులు వారి సమస్యకు ఎలాంటి పరిష్కరాం చూపకుండా ఉండడం చాలా సిగ్గు చేటు అన్నారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కాంట్రాక్టర్ జైబాల జి జీతాలు చెల్లింస్తాడా లేకా కాంట్రాక్టర్ పధవి నుండి తోలగి పోతావా అని వారు ప్రశ్నించారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. లేని పక్షంలో అందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటి గార్డులు తదితరు పాల్గొన్నారు.


దీక్షలు చేస్తున్న సెక్యూరిటి గార్డులు

ముఖ్యమంత్రి గారు.. మా మొర వినండి...

(మొదటి పేజీ తరువాయి)

తంగండంచలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, నంద్యాలలో సీడ్ హబ్, ఎమ్మిగనూరులో టెక్స్ టైల్స్ పార్కు, కర్నూలు నగరంలో ట్రిబుల్ ఐఐటి, కర్నూలు పెద్ద అసుపత్రిని రిమ్స్ తరహాలు అభి వృద్ధి,ఉర్దు యూనివర్శిటి, జిల్లాను పర్యాటక హబ్‌గా మారుస్తానని, టెంపుల్ సర్క్యూట్‌గా తీర్చి దిద్దుతామన్నారు. ఇలా దాదాపు 47 హామీలను గుప్పించిన రాష్ట్ర సీఎం చంద్రబాబు ఏ మాత్రం హామీలు ఏవి అమలు కాలేదని విమర్శలు ఉన్నా యి. రైతాంగానికి ప్రాణా వాయువు లాంటి సాగు నీటి పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి రైతులను ఆదుకుంటామని సిఎం హామీ ఇచ్చారు. జిల్లాలో దాదాపు 6 లక్షల ఎకరాలకు ఆదనంగా నీటి వసతి కల్పిస్తామన్నారు. తుంగభద్ర డ్యాం నుంచి జిల్లాకు రావాల్సిన 7 టిఎంసిల నీటి వాటాను తప్పని సరి గా విడుదల చేయిస్తామని, ఎల్ఎల్సి, హెచ్ఎల్సి ఆయకట్టు రైతులను ఆదు కుంటామని హామీలు ఇచ్చారు. అయితే వరసగా మూడు సంవత్సరాలు గా ఆంద్రకు రావాల్సి వాటా కర్నాకట రైతాంగం చోరి చేస్తునే ఉంది. దీంతో మూడేళ్లు జిల్లాలోని ఆయకట్టు ఎడారిగా మారింది. గతంలో ఎల్ఎల్సి, హెచ్ఎల్సి కింద మూడు కార్లు పంటలను పండించేవారు. ఈ పరిస్థితి ప్రస్తుతం లేదు.

హంద్రీనీవా పూర్తి చేసి జిల్లాలో 3 లక్షల ఎకరాలకు సాగునీటి అందిస్తామన్నారు. ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండటంతో కేవలం 80 వేల ఎకరా లకు మాత్రమే సాగునీరు అందుతొంది. అందుకే ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేసి జిల్లా రైతాంగాన్ని అదుకోవాలని కోరుతున్నారు. జిల్లాలో నిరుద్యోగ యువత రోజు రోజుకు పెరుగిపోతుంది. వీరికి ఉద్యోగం కల్పించాలంటే పరిశ్రమలు విరివిరిగా రావాలి. అలాంటిది ఓర్వకల్లు, కర్నూలులలో పారిశ్రమిక వాడలను నిర్మిస్తామని హామిని ఇచ్చా రు. హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఎమ్మిగనూరు లో టెక్స్‌టైల్ పార్కు, ఓర్వకల్లులో ఫుడ్ ప్రాసింగ్ యూనిట్‌లు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న ట్లు ఉంది. నంద్యాలలోని సీడ్ ప్రాసింగ్ యూనిట్ పరిస్థితి ఇదే. గురురాఘవేంద్ర ఎత్తిపోతుల ప్రాజెక్టు పూర్తి కాలేదు. గుండ్రేవుల ప్రాజెక్టుకు కనీసం సర్వే కూడా జరగలేదన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టును 4 టిఎంసిల నీటిని నిలువ చేసేలా.. రెండు లక్షల ఎకరాలకు నీరు అందించేలా నిర్మిస్తే జిల్లా సశ్యశ్యామలమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.

జిల్లాలో కనీసం తాగునీరు లేక పశువులను కళేభరాలకు తరలించే పరిస్థితి ఉంది. ఇలాంటి పరిస్థితి నుంచి జిల్లాను రక్షించాలంటే చెరువులను హంద్రీనీవా, ఎల్ఎల్సి, హెచ్ఎల్సి ద్వారా నింపాలి. అయితే ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించారు. జిల్లాలోని 106 చెరువులకు నీరు అందించేందుకు మొదట్లో ప్రణాళికలను సిద్దం చేశారు. అయితే అది సాధ్యం కాదని కేవలం 57 చెరువులకు ఈ ఏడాది నీటి నింపేందుకు తిరిగి నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు.దీంతో ప్రజలలో అనేక సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు చెరువులను నింపేందుకు ఈ ప్రభుత్వం సిద్దంగా ఉందా... లేదా..? అన్న సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. నివేదికలను దాదాపు మూడు సార్లు మార్చటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన చెరువులకు నీటిని నింపే ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని జిల్లా ప్రజలు సిఎంను కోరుతున్నారు. నామా మాత్రంగా ఎన్‌టిఆర్ సుజల స్రవంతి : ఎన్‌టిఆర్ సుజల స్రవంతి కింద కేవలం రూ. 2లకు 20లీటర్ల సుద్దమైన నీటి సరఫరా చేయాలని లక్ష్యం అయితే ఈ పథకం జిల్లాలో నానా మాత్రంగానే పని చేస్తుంది.

ఇలా జిల్లాలో అమలు కాని పథకాలను అమలు చేయాలని, పూర్తికాని ప్రాజెక్టులను పూర్తి చేయాలని, పెండింగ్‌లో గుండ్రేవు ప్రాజెక్టు, వేదావతి ప్రాజెక్టులపై స్పష్టమైన హామీలను ఇవ్వాలని ముఖ్యమంత్రిని జిల్లా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


రాజేష్ (ఫైల్)

బ్యాంకు మేనేజరు మృతిపై సంతాపం

ప్యాపిలి, జనవరి 06, మనం న్యూస్ : ప్యాపిలి మండలం గార్లదిన్నె ఏపీజీపీ బ్యాంకు మేనేజరుగా విధులు నిర్వహించిన రాజేష్ మృతి పై బ్యాంకర్లు, గార్లదిన్నె ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు. ఏడాదిన్నర నుండి సేవలు అందిస్తూ శనివారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో కారులో సజీవ దహనం కావడం పై తమ విచారణను వ్యక్తం చేశారు.

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



మంత్రాలయం రాఘవేంద్రసర్కిల్లో ధర్నా చేస్తున్న గంగపుత్రులు, రెవెన్యూ కార్యాలయంలో విన్నతిపత్రం అందజేస్తున్న గంగపుత్రులు

సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై మత్యకారుల ఆగ్రహం

మంత్రాలయం ప్రతినిధి జనవరి06 (మనం న్యూస్): విశాఖలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మత్స్యాకారుల పట్ల చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని మంత్రాలయంలో గంగపుత్రులు డిమాండు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం తుంగభద్ర నదీతీరంలో ఉన్న గంగాభవాని ఆలయం సమీపంలో సమావేశం నిర్వహించి చంద్రబాబు వ్యాఖ్యలపై చర్చించారు. అనంతరం మత్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మంత్రాలయం గంగపుత్రులు డిమాండు చేశారు. అనంతరం వారు ర్యాలీగా బయలుదేరి రాఘవేంద్రసర్కిల్‌కు చేరుకొన్నారు.అక్కడ అరగంట పాటుధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు నవీన్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారులు ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా చాలా వెనుకబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. విశాఖలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి సమస్యలు విన్నవించేందుకు వెళ్లిన మత్స్యకారుల పట్ల దురుసుగా విరుచుపడి దుర్భాషలాడటం బాధాకర మన్నారు. ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు హుందాగా సమస్యలను హుందాగా వినాల్సింది పోయి 'ఏం వేశాలేస్తున్నారా..నేను న్యాయం చేసే వరకు ఆగరా..ఏం చేసుకుంటారో చేసుకొండి... రోడ్డెక్కి రాజకీయం చేస్తే నేనేం భయపడను..ఇంకా మాట్లాడితే తొక్కా తీస్తా అంటూ మత్స్యకారులపై ఆగ్రహం వ్యక్తంచేయడం మంచిది కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్యకారుల పట్ల తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండు చేశారు. రాష్ట్రంలో మత్స్యకారులు కోటికి పైగా ఉన్నామని రాజకీయనాయకులు తమను వాడుకుంటున్నారే తప్ప తమ అభివృద్ధికి చేసిందేమీలేదన్నారు.మత్స్యకారుల్లో బేస్త, బారిక, మడ్డి, మాత్రాసులు, సున్నం, జాలరి, గంగపుత్రు లు, ముదిరాజులు, మధిరాజులు, మాత్రాసులు అను పేర్లతో వివిధ ప్రాంతాల్లో జీవనం కొనసాగిస్తున్నారని జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు వివరించారు. ఇన్ని పేర్లతో మనుగడ సాగిస్తున్న మత్స్యకారులు ఒకే కులంలో ఉండే విధంగా ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆయన కోరారు. ధర్నా అనంతరం గంగపుత్రులు ర్యాలీగా మంత్రాలయం రెవెన్యూకార్యాలయంకు చేరుకొని అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మంత్రాలయం గంగపుత్రుల సంఘం అధ్యక్షులు శాంతప్ప, కార్యదర్శి రాముడు, మంత్రాలయం సర్పంచు భీమయ్య, తెలుగు దేవన్నలతో పాటు పలువురు గంగపుత్రులు పాల్గొన్నారు.

రైతు రథం పథకంలో ఐదు ట్రాక్టర్లు మంజూరు

గూడూరు, జనవరి 06, మనం న్యూస్‌: రైతు రథం పథకం కింద గూడూరు మండలానికి ఐదు ట్రాక్టర్లు మంజూరు అయ్యావని టీడీపీ మండల కన్వీనర్ నాగలాపురం సురేష్, జెడ్పీటీసీ సభ్యురాలు బికే నాగజ్యోతి తెలిపారు. శనివారం మండలంలోని పెంచికలపాడు గ్రామంలో మండల కన్వీనర్ సురేష్మ, జెడ్పీటీసీ సభ్యులు బికే నాగజ్యోతి రైతులతో సమావేశమై ప్రభుత్వం అందజేస్తుదన్న రాయితీ సాగు యంత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధునిక సాగు ద్వారా అత్యదిక దిగుబడి సాదించాలన్న లక్ష్యంతో రాయితితో సాగు యంత్రాలను ప్రవేశ పెడుతుందని వాటిని అర్హులైన రైతాంగం వినియోగించుకోవాలని వారు చెప్పారు.


ట్రాక్టర్లను పంపిణి చేస్తున్న జెడ్పీటీసీ సభ్యులు బికే నాగజ్యోతి

నియోజకవర్గ ఇన్‌చార్జి డి. విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో ఇప్పటికే గూడూరు మండలా నికి ఐదు ట్రాక్టర్లు మంజూరు కాగ దరఖాస్తు చేసుకున్న మిగిత వారికి రెండ విడతో మంజూరు అవుతున్నట్లు చెప్పారు. కావున 30 శాతం రాయి తితో ప్రభుత్వం అందజేస్తున్న ట్రాక్టర్లు, సాగు పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెంచికలపాడు గ్రామానికి చెందిన కే శంకరాచారి, కే. సుజాత, కే. సురేష్ అనే రైతులు రైతు రథం పథకం కింద లబ్ధి పొందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు బికే కృష్ణ, బుజ్జి రెడ్డి, అలీఫ్, సీతారామి రెడ్డి, రాము,, సురేష్ లక్ష్మయ్య తధితరులు పాల్గొన్నారు.


మండల కన్వీనర్ సురేష్

జన్మభూమిలో చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ


చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న కమిషన్ కె ఎల్ ఎన్. రెడ్డి.

నందికొట్కూరు రూరల్, జనవరి 6,మనం న్యూస్‌: పట్టణంలోని సాయిబాబా పేటలో 13,14,15 వార్డులకు సంభందించి జన్మభూమి, మాఊరు కార్యక్రమం జరిగింది, మున్సిపల్ కమిషనర్ కె ఎల్ ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో సాయిబాబా పేట పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మంజూరెన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ మూడు వార్డులకు సంభవించింది పన్నెండు వందల అర్జీలకు గాను783 మందికి రేషన్ కార్డులు, మంజూరు అయ్యాయని మంజూరైన అర్హులకు పంపిణీ చేశారు. మిగత వాటిని పరిశీలించి కార్డులను వచ్చేటట్లు ప్రయత్నం చేస్తానన్నారు. ఈ సారి కూడా అనేక సమస్యలపై పెద్దఎత్తున అర్జీలు వచ్చాయని వాటిని పరిశీలిస్తామని అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుబ్బమ్మ, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు సురేంద్ర, రహ్మాతుల్లా, మాక్బుల్ బాష, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి 5వవిడుత



చాగలమర్రి, జనవరి 06 మనంన్యూస్‌: ప్రజా సమస్యలు పరిష్కారం కోసం జన్మభూమి 5వవి డుత జన్మభూమి- మాఊరు.కార్య క్రమం ప్రభుత్వం చేపట్టినట్లు నోడ ల్ అధికారి సంజీవ రాజు తెలిపారు. శనివారం మల్లే వేముల, గొట్లూరు, గ్రామాల్లో గ్రామ సర్పంచులు దామోదర మ్మ, రా మా తొలిశమ్మ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. రేషన్ కార్డులు, పింఛన్లు,భూసార పరీక్ష పాత్రలను పంపిణీ చేశారు. ప్రజలు నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఏ సరోజమ్మ, తహసీల్దార్ మాల కొండయ్య, ఎంపీడీఓ రాణెమ్మ, ఎంపిఓ అనూరాధ, ఏసీడీపీ సావి త్రి, ఏఈ లు కొండారెడ్డి, సిద్దారెడ్డి, సూపర్ వైజర్ రామలింగ రెడ్డి ఏపీఓ రామసుబ్బయ్య, ఏపీయం రాజశేఖర్‌రెడ్డి,కోఆర్డినేటర్ రాజుకు మార్, కార్యదర్శి దస్తగిరి,విఆర్వో హరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పాతసామాను వేలం పాటలు

ఆళ్లగడ్డ జనవరి 06, మనం న్యూస్ : పట్టణంలోని అగ్నిమాపక శాఖకు సంబంధించిన పాత వస్తువులను వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఈ పాటలో వేలంపాట దారులు పాల్గొనవచ్చని అగ్నిమాపక శాఖ అధికారి లక్ష్మయ్య తెలిపారు. శనివారం నాడు ఒక ప్రకటనలో ఆయన తెలిపారుఅగ్నిమాపకశాఖ కార్యాలయంలో ఈనెల 8వ తేదీన సాయంత్రం 4గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు కనుక ఈ వేలంపాటలో పాల్గొనదలచినవారు తమ కార్యాలయానికి వచ్చి వేలం పాటలు పాడుకోవచ్చనిఆయన తెలిపారు.

పిల్లల పట్ల బాద్యతగా ప్రవర్తించాలి

ఆత్మకూరు టౌన్, జనవరి 06 (మనం న్యూస్) : సమాజంలో పిల్లల పట్ల ప్రతి ఒక్కరు బాద్యతగా ప్రవర్తించాలని బర్డ్స్ ఆర్గనైజేషన్ సూపరిండెంట్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. పట్టణంలో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లలు వివిధ కారణారీత్యా అనాథలుగా, బిక్షాటన చేస్తూ, మత్తు పదార్థాలకు బానిసలైన వారు తారస పడితే వెంటనే చైల్డ్ లైనుకు సమాచారం అందించి ఆదుకోవాలన్నారు. ఏదైనా నేరం జరిగిన సంఘటనలో 18 సంవత్సరాల లోపు పిల్లలు ఉంటే వారి ఫోటోలు, పూర్తి చిరునామాలు వార్తా పత్రికలలో ప్రచురణ కాకుండా చూడాల్సిన బాద్యత పాత్రికేయులదేనన్నారు. అలాగే నేరారోపణ చేయబడిన పిల్లవాడిని నేరస్తుడిగా కాకుండా సహృదయంతో చూడాలని అలా చేయడం వల్ల అతనిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. నేరారోపణ చేయబడిన పిల్లల కోసం ప్రత్యేకంగా స్పెషల్ జువైనల్ పోలీసు యూనిట్లు ఉన్నాయని, ఆ విధంగా నేరారోపణ లేదా నేరం చేసిన పిల్లవాని ప్రవర్తనలో మార్పు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటారని వివరించారు. అనాథ పిల్లలను సహృదయంతో దత్తత తీసుకునే వాళ్ళు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 900 అనాథ శరణాలయాలు, వసతి గృహాలను నడుపుతున్నారని వీటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్టర్ చేయించినట్లు తెలిపారు. దీంతో తప్పి పోయిన పిల్లలను గుర్తించడం తేలికవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్డ్స్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కోవెలకుంట్ల జోనల్ గేమ్స్‌లో ఆల్‌రౌండ్ చాంపియన్ షిప్ సాధించిన నెహ్రూ హైస్కూల్



బనగానపల్లె జనవరి 06, మనం న్యూస్ : కోవెల కుంట్ల జోనల్ క్రీడలు, ఆటల పోటీల్లో నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆల్రౌండ్ ఛాంపియన్షిప్స్ సాధించినట్లు కరస్పాండెంటు కోడూరు హరినాధ రెడ్డి తెలిపారు. అండర్-14 విభాగంలో హాకీ, వాలీబాల్, బాస్కెట్బాల్ నందు ప్రథమ స్థానం అండర్ 17 విభాగంలో హాకీ, త్రోబాల్, హ్యాండ్ బాల్ నందు ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే స్పోరట్స్ విభాగంలో అండర్ 14 విభాగంలో 100 మీటర్ల 200 మీటర్లు పరుగు పందెంలో శంకర్ రెడ్డికి ప్రథమ స్థానం, రవీంద్ర నాయక్ ద్వితీయ స్థానం లభించినట్లు ఆయన తెలిపారు. అలాగే లాంగ్ జంప్ నందు మనోజ్ ద్వితీయ స్థానం శంకర్ రెడ్డి కి తృతీయ స్థానం దక్కింది.

షాట్పుట్ నందు సాజిద్ కు ప్రథమ, బాల తేజకు తృతీయ స్థానాలు లభించాయన్నారు. అండర్ 17 విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో వీరేష్ కు ప్రథమ 100 మీటర్ల పరుగు పందెంలో నాగార్జునకు, తృతీయ లాంగు జంపు నందు గురుప్రసాద్ తృతీయ స్థానం లభించినట్లు ఆయన తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా జరుగుతున్న జోనల్ క్రీడల్లో ఆల్రౌండ్ చాంపియన్షిప్క నెహ్రూ ఇంగ్లీష్ హైస్కూల్ కు దక్కినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయుల, విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు కోడూరు కమల్ తేజ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ రవితేజ రెడ్డిలు అభినందించారు.

జన్మభూమి మా ఊరు విజేతలకు బహుమతుల పంపిణీ



నందికొట్కూరు రూరల్, జనవరి 6,మనం న్యూస్ : జన్మభూమి 5 వ విడత కార్యక్రమాల్లో భాగంగా కొణిదెల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు డాన్స్, చిత్రలేఖనం, వ్యాసరచన,వక్తృత్వ, రంగోలి అంశాలలో పోటీలు నిర్వహించారు ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ సత్యం మరియు డెప్యూటీ తహశీల్దార్ శ్రీ జయన్న బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ , ప్రసాద్, వి ఆర్ ఓ పరమేశ్వర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంజన్న, ఉపాధ్యాయులు, ఖాజా హుస్సేన్, మహబూబ్ బాషా, శ్రీనివాసరెడ్డి మరియు ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



బండిఆత్మకూరు, జనవరి 6 (మనం న్యూస్): ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండలా ధ్యక్షు రాలు నందిపాటి సుమతి సూచించారు. మండల కేంద్రమైన బండిఆత్మ కూరు గ్రామంలోని చిన్నదేవలం సమీపంలో నిరుపేదలకు చంద్రన్న కానుకలను శనివారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలు పండుగను సంతోషంగా జరుపుకోవాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు నిత్యావసర వస్తువులను ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నందిపాటి నరసింహారెడ్డి, వీఆర్వో ఏసుపాదం, డీలర్ రమణయ్య, పాల్గొన్నారు.

యమహా నూతన షోరూమ్ ప్రారంభం


యమహా షోరూమ్ ను ప్రారంభిస్తున్న ఎస్ఐ లక్ష్మీ నారాయణ

నందికొట్కూరు రూరల్, జనవరి 6, మనం న్యూస్ : నందికొట్కూరులో కె జి రోడ్డున పోలీసు స్టేషన్ ఎదురుగా నూతన యమహా షోరూమును ఎస్ఐ. లక్ష్మీ నారాయణ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. యమహా షోరూమ్ అధినేత అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ మావద్ద అన్నీ రకాల పాత ద్విచక్ర వాహనాల బదిలీసౌకర్యంతో పాటు. స్పాట్ ఫైనాన్స్, స్పాట్ డెలివరీ ఉంటుంది అన్నారు. అలాగే యమహా అన్ని రకాల మాడల్స్ అందుబాటులో ఉంటాయిఅని.నందికొట్కూరు పరిసర ప్రాంతాలవారికి అందుబాటులో ఉంటామన్నారు షోరూమ్లు ప్రారంభా నికి ముఖ్య అతిథిగా భవనం అధినేత మందడి వెంకట రమణా రెడ్డి,చల్లా శివరామిరెడ్డి, సుధకర్ రెడ్డి, సేరెడ్డి రమణారెడ్డి, పాల్గొన్నారు.

చంద్రన్నకానుకలు పంపిణీ

బండిఆత్మకూరు, జనవరి 6 (మనం న్యూస్): మండల కేంద్రమైన బండిఆత్మకూరులోని ఎస్సీ కాలనీలో సీఎం చంద్రబాబునాయుడు ఉచితంగా అందజేసిన చంద్రన్న కానుకలను జెడ్పీటీసీ బైరెడ్డి అశ్వర్థమ్మ శనివారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాం తి పండుగను పేదలు సంతోషంగా జరుపుకోవాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రన్న కానుకల పేరుతో నిత్యావసర వస్తువులను అందజేశారన్నారు. కార్యక్రమంలో మధు సూదన్‌రెడ్డి, జన్మ భూమి కమిటీ సభ్యురాలు శివమణి, శిఖామణి, డీలర్ మాబాషా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినవి

కె. కాశీనాథ్ గుప్త S/o కె. సీతారామయ్య గుప్త, ఇ.నెం. 17/95, పాతపేట, డోన్. నా స్వాధీనంలో గల లింకు డాక్యుమెంట్ 319/1989 నెంబర్ గల డాక్యుమెంట్ 26-12-2017 తేదిన పోయినది. ఈ డాక్యుమెంట్ సంబంధించి సర్వాధికారాలు నాకే కలవు. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో ఈ నెంబర్‌ను సంప్రదిం చగలరు.

కె. కాశీనాథ్ గుప్త, సెల్: 9440862267

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

పేద ప్రజల కోసమే జన్మభూమి

ఆళ్లగడ్డ, జనవరి 06,మనం న్యూస్ : పేద ప్రజలకోసం జన్మభూమి ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతిష్టాత్మకంగా ఐదో విడత జన్మభూమి శనివారం నాడు ఓబులంపల్లి యాదవాడ గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తాహసిల్దార్ లక్ష్మీదేవి మాట్లాడుతూ జన్మభూమి ప్రజలకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు జన్మభూమి కార్యక్రమాలు ప్రవేశపెట్టారని ఐదో విడత జన్మభూమి మాఊరు జరుగుతున్న గ్రామాల్లోని ప్రజలు తమ



సమస్యలు ఉన్నా వాటిని దరఖాస్తులు ఇవ్వవలసిందిగా కోరారు అంతకుముందు జన్మభూమ కార్యక్రమంలో ముందుగా అధికారులందరూ జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు అనంతరం చంద్రన్న బీమాను లబ్ధిదారులకు చెక్కును అందజేశారు గ్రామాల్లోని మహిళలకు తాహసిల్దార్ గర్భిణీ స్త్రీలందరికీ సీమంతం చేశారు ఎంపీడీవో చిన్న రాముడు మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కచ్చితంగా వీటిని నిర్మించుకుంటే మార్చి31 లోపల నిర్మించుకుంటే మంచిది అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సర్పంచ్ ఈఓఆర్డ మధుసూదన్రెడ్డి వీఆర్వో గోవిందరెడ్డ తదితరులు పాల్గొన్నారు.

భక్తుడికి బంగారు ఉంగరం అప్పగింత



మహానంది, జనవరి 06, మనంన్యూస్ : స్వామి వారి దర్శనానికి వచ్చి పోగొట్టుకున్న బంగారు ఉంగరాన్ని హోంగార్డులు అప్పగించారు. శనివారం నల్గొండ జిల్లా, కల్వకుంట్ల గ్రామానికి చెందిన నరేష్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో మహానందికి వచ్చారు. ఆలయ ప్రాంగణంలో పర్సు పోగొట్టుకున్నారు. హోంగారడ్స్ వెతికి భక్తులకు అందజేశారు. అందులో ఒక బంగారు ఉంగరం, రెండు వెండి ఉంగరాలు, ఐదు వందల నగదు ఉండటం తో భక్తులు సంతోషంతో టెంపుల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, హోంగార్డులకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ



చాగలమర్రి, జనవరి 06, మనం న్యూస్ : మండలంలోని బ్రాహ్మన పల్లి, మద్దరు, చిన్న వగిలి, పెద్దబోధనం, గొడిగనూరు, చాగలమర్రి, గ్రామాల లో రేషన్ కార్డ్ కల్గిన పేద ప్రజలకు ఆయా గ్రామాలలో సంక్రాంతి కానుకలు బెల్లం, గోధమ పిండి,కంది బ్యాల్లు, శనగబ్యాల్లు,నెయ్యి,నూనె మొత్తం 6 వస్తువులు చంద్రన్న కానుకను చాగలమర్రిలో పేద ప్రజలకు మాజీ సర్పంచ్ అనుసార్ బాష .గుతినరసింహలు, ఖాదర్ బాష ,అందజేశారు. పలు కిరణా స్టోర్లో కాను క లను అందచేస్తున్నట్లు రేషన్ డీలర్స్ తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య



కర్నూలు, జనవరి 06, మన న్యూస్ : కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం హుస్సేనాపురం గ్రామ సమీపంలో 44 వ జాతీయ రహదారి ప్రక్కన శనివారం తెల్లవారుజామున ఓర్వకల్లు మండల పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన వడ్డే ఎల్లస్వామి (62) సంవత్సరాలు అనే వ్యక్తిని మద్యం మత్తులో గుర్తుతెలియని వ్యక్తులు దారుణ హత్య చేశారు. వడ్డే ఎల్లస్వామి హుస్సేనాపురం గ్రామం లో నివాసం ఉంటు ఎనిమిది ఎకరాల పొలంని కౌలుకి తీసుకొని జీవనం సాగించేవారు. శుక్రవారం నాడు ఉదయం పెన్షన్ డబ్బుల కోసం వెళుతున్నానని ఇంట్లో కుటుంబ సభ్యులకు చెపేసారు. కుటుంబ సభ్యులు తన తండ్రి రాలేదని గాలించారు. శనివారం తెల్లవారు జామున గ్రామ సమీపంలోని 44వ జాతీయ రహదారి ప్రక్కన రక్తపు మడుగులతో శవమై ఉన్నాడు. సంఘటన స్థలం లో హత్యకి గురైన వడ్డే ఎల్లస్వామి గాజు సీసాలతో పొడిచి పేగులు ప్రక్కకు తీసారు, అలాగే గొంతు కోసి కళ్ల తీసివేసారు. తన కుమారుడు మాతండ్రికి ఎలాంటి గొడవలు లేవని అలాగే శత్రువులు లేరని రోదించారు. విషయం తెలిసిన వెంటనే కర్నూల్ తాలుక సీఐ నాగరాజు యాదవ్, ఓర్వకల్ ఎస్ఐ చంద్రబాబు నాయుడు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. సంఘటన స్థలాన్ని డాగ్ స్క్వాడ్ మరియు క్లూస్ టీం పరిసిలించాయి.

5వవిడత జన్మభూమి కార్యక్రమం

ఉయ్యాలవాడ, జనవరి 06, మనంన్యూస్ : తెదేపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కాకరవాడ గ్రామంలో తహశీల్దార్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు అనంతరం తహశీల్దార్ మోజస్ ప్రసన్న మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాలు మరింత దగ్గర చేరవేసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది అని, అర్హులైన వారికి పించన్లు ,రేషకార్డు, తదితర కార్యక్రమాలలో ఎటువంటి ఇబ్బంది ఉన్న అర్జీ ద్వారా సమర్పిస్తే వాటిని పరిశీలించి అర్హులైన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మోజస్ ప్రసన్న, యమ్డిఓ మహేష్ కుమార్,గ్రామ ప్రజలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

కొలిమిగుండ్ల జనవరి06,మనం న్యూస్: కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో హైస్కూల్ క్రీడ విద్యార్థులకు 30 మందికి క్రీడా దుస్తులను ప్రధానోపాధ్యుడు వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో వెన్నపూస రామచంద్రారెడ్డి గారు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కూడా భాగ క్రీడాలలో పాల్గొని విద్యార్థుల ఆటలవలన మానసికంగానేకాక శారీరికం ఎదుగుదల చాలా ముఖ్యమైనది అందువలన విద్యార్థులు చదువు పాటు ఆటలు అవసరం అని తెలియజేశారు.

బంద్ విజయవంతం



నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 06, మనం న్యూస్ : పట్టణములో ప్రభుత్వ డిగ్రీ, పీజీ మహిళా కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్.వి.ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని రాయలసీమ విద్యార్థి పెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయుడు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి నాయకులు నిర్వహించిన బంద్ కు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించరన్నారు. అనంతరం మున్సిపల్ ఆఫీసు , బస్టాండు ఎదురుగా ధర్నా నిర్వహించమన్నారు. పట్టణం లో ప్రభుత్వ డిగ్రీ, పీజీ మహిళా కాలేజీలను నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కాలేజీలు లేకపోవడంతోవిద్యార్థినిలు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ ల బాధ పడలేక చదువులు మానేస్తున్నారని, అలాగే ప్రైవేట్ కాలేజీలలో చదువు కొన లేక, వేలకు వేలు ఫీజులు చెల్లించలేక కాలేజీలు మానుకుంటున్నారని. విద్యార్థినిల భవిష్యత్తుకు పై చదువులకు వెళ్లకుండా మధ్యలోనే ఆగిపోతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల లాంటి మహా పట్టణంలో మహిళలకు వారి అభివృద్ధికి, వారి రక్షణకు ఇలాంటి కాలేజీలు లేకపోవడం సిగ్గుచేటన్నారు. పేద విద్యార్థినిలకు కోసం ప్రభుత్వాలు, అధికారులు స్పందించి ఈ కాలేజీలు ఏర్పాటు చేయాలని కోరారు.పేదవిద్యార్థినిల బంగారు భవిష్యత్తుకై ఈ పోరాటం సాగిస్తున్నామన్నారు. స్థానిక మంత్రులు, శాసన సభ్యులు స్పందించి ఈ కాలేజీల ఏర్పాటుకు కృషిచేస్తే విద్యార్థి లోకం ఋణపడి వుంటుందన్నారు. ఈ కాలేజీల కోసం త్వరలో ప్రకటన చేసి కార్యరూపం దాల్చాలని అలా కాకపోతే ఆమరణ దీక్ష చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగన్న , జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు రవీంద్ర నాథ్, బాలరాజు, రవి, శివనాగేంద్ర డివిజన్ అధ్యక్షుడు సుబ్బయ్య, నాయకులు ఖాజ, మునావర్, ఇంతియాజ్, రఫీ, గిరి, సిద్ధు, నబీరసూల్, శంకర్ , హరీష్, వంశీ , గణేష్, మురళి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మరచేడులో జన్మభూమి మా ఊరు కార్యక్రమం



ఆలూరు, జనవరి,06, మనంన్యూస్: ప్రజా సమస్యలను తెలుసుకొనుటకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డివిజనల్ పంచాయతి అధికారి వీరభద్రప్ప తెలిపారు. శనివారం ఆలూరు మండల పరిధిలోని కమ్మరచేడు గ్రామంలో ఏడిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సమస్యలను తెలుసుకొని వాటిని రాష్ట్రప్రభుత్వానికి నివేదిక పంపుతామని మరో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలోగా ఈ సమస్యలకు పరిష్కారం చూపి వాటిని పరిష్కరించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రాంబీంనాయుడు, ఎంపిడిఓ విజయభాస్కర్, ఏపిఓ చక్రవర్తి, సోమశేఖర్, ఏఈ వెంకటేశ్వర్లు, దేవేంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే జన్మభూమి

కొత్తపల్లె, జనవరి 06 (మనం న్యూస్) : ప్రజా సమస్యలను తెలుసుకుని, పరిష్కరించేందుకే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తాహశీల్దార్ రామకృష్ణ అన్నారు. శనివారం ఎదురుపాడు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి జిల్లా అధికారులకు తెలిపి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలన్నారు. అనంతరం గ్రామస్థుల నుండి వినతులను స్వీకరించారు. రైతు మిత్ర లబ్దిదారులకు చెక్కులను తాహశీల్దార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



పగిడాల, జనవరి 06, మనం న్యూస్ : పగిడాల మండల కేంద్రమైన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడాభిమాని పీతాంబర్ రెడ్డి ఇరభై మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు విరాళంగా ఇచ్చారు.నందికొట్కూరు జోనల్ స్థాయిలో హాకీక్రీడల్లో గెలుపొంది నందులకు ఇచ్చినట్లుగా తెలిపారు. పాఠశాల హెడ్మమాస్టర్ గోపాలరెడ్డి ధన్యవాదాలు తెలిపారు పీతాంబర్ రెడ్డిగారి కి.పీతాంబర్ రెడ్డి మాట్లాడు తూ నాకు చిన్నతనం నుంచి క్రిడాలంటే ఎంతో ప్రాణమని,అందుకే క్రీడాలను, క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందని చెప్పారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ఉపయోగానికి తోడ్పడుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాతాకోట అధ్యాపకుడు గిడ్డయ్య,ఫిజికల్ డైరెక్టర్ జె.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మట్కా బీటర్ అరెస్ట్

- 6,3400/-నగదు స్వాధీనం



బేతంచెర్ల, జనవరి 06,మనం న్యూస్ : మట్కా బీటర్ ను అరెస్ట్ చేసి 6,3400 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు యస్.ఐ. తిరుపాల్ తెలిపారు. శనివారం కొత్తబస్టాండ్ సర్కిల్లో మట్కా నిర్వహి స్తున్నారన్న పక్కా సమాచారం అందుకున్న యస్. ఐ. తిరుపాల్ తన సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించగా మట్కా బీటర్ కైపా మురళీధర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని,మట్కా చీటీలు,నగదు 6,3400 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు విలేకర్ల సమావేశంలో యస్.ఐ.తిరుపాల్ తెలిపారు.ఈ దాడుల్లో ఏ యస్ ఐ భాస్కర్, కానిస్టేబుల్స్ జనార్దన్ రాజు,యశోద కృష్ణయ్య, తిరుమలేష్ పాల్గొన్నారు.

సంప్రదాయ మత్స్యకారులకు సిఎం క్షమాపణ చేప్పాలి

- బేస్త, గంగపుత్ర,తెలుగు నగర నిరసనలు
- కలెక్టర్ గాంధీ విగ్రహం వద్ద అందోళన



కర్నూలు,జనవరి 05, మనంన్యూస్: సాంప్రదాయ మత్స్యకారులకు సిఎం క్షమాపన చేప్పాలి అంటూ బేస్త, గంగపుత్ర, తెలుగు సంఘాలు శనివారం కలెక్టర్ గాంధీ విగ్రహం వద్ద అందోళన కార్యక్రమం చేపట్టారు. విశాఖపట్నంలో సీఎం చంద్రబాబునాయుడు అమానుషంగ మాట్లాడడం సరైనది కాదని వారు విమర్శించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సాంప్రదాయ మత్స్యకారులకు సిఎం క్షమాపన చేప్పకపోతే 08వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా అందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బేస్త, గంగ పుత్ర, తెలుగు నగర అధ్యక్షులు టి. మద్దిలేటి, వేదప్రభాకర్, ఉలింద కొండ శ్రీను, అఖిల్, వెంకశ్వామి, రామన్న తదితరులు పాల్గొన్నారు,

(Dwaraka) https://t.me/telugudailynews

బీద ముస్లిం బాలికల సామూహిక వివాహాలు







- **అర్థ రాత్రి తలుపు తట్టిన ముస్లింలకు అండగా ఉంటా : డోన్ టీడీపీ ఇంచార్జ్ కే.ఈ ప్రతాప్**

డోన్, జనవరి 06, మనం న్యూస్ : పట్టణంలోని మదరసా కొంపౌండ్,గుత్తి రోడ్డు సమీపములో, ముస్లిం పిల్లలకు చదువు కునేందుకు ఎక్కడ లేని విదంగా, అన్ని వసతులతో మదరసా ఓపెన్ చేసి,బీద ముస్లిం బాలికలకు శనివారం డోన్ నూర్ బాషా సంఘశీ మరియు ముస్లిం ఈద్గా కమిటీ,మరియు ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు నిఖా చేసి వారికి బీరువా,మంచము, కుటుంబానికి అవసరమయిన (జేహజ్)వంటింటి,వగైరా వస్తువులు ఇచ్చి ఐదు జంటలకు నిఖా నిర్వహించారు,ప్రతి ఆరునెలలకు ఒక సారి ఈ కార్యక్రమాన్ని చేపడతామని, ఈద్గా కమిటీ ముస్లిం పేదలు అన్నారు, అదే విదంగా పెళ్లి చేసుకున్న ముస్లిం లకు ముడునెలలో దుల్హాన్ పథకం కింద ప్రతి జంటకు 50,000 రూ/-మరియు ముస్లిం మైనారిటీ స్కాలర్షిప్లు, ఓర్వకల్లు లో ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని,ఈ ఘనత టీడీపీ ప్రభుత్వానిదే అని వారన్నారు,ఈ కార్యక్రమంలో ప్రసిడెంట్ యల్ రియాజ్ ఖాన్,సెక్రెటరీ అక్బర్ బాషా, వైస్ ప్రసిడెంట్ అబ్దుల్ ఖాదర్ జిలానీ,ట్రెజరర్ జమాల్ వలి,జాయిన్ సెక్రటరీ యస్ అల్లబకాశ్ మరియు ఈద్గా కమిటీ సభ్యులు మౌలాలి, ముబారక్,ఫారూఖ్,ముస్లిం పెద్దలు కండక్టర్ మహబూబ్ బాషా,హిస్మయుల్,కండక్టర్ మహ()బూబ్ బాషా,సెట్ భై,షేక్సవలి,తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి శేషముగా పూలంగి సేవ







- **శ్రీ గోదా విష్ణు సహస్ర నామమండలి**

కర్నూలు(సిటీ), జనవరి 06, మనం న్యూస్: స్దానిక పాతనగరంలోని వన్టౌన్ వీధి నందు శ్రీ మాలే బాలయ్య సత్రంలో శ్రీ శ్రీ దేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్తానం నందు శనివారం ధనుర్మాసంలో భాగంగా స్వామి వారికి శేషముగా పూలంగి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ గోదా విష్ను సహస్ర నామమండలి అధ్వర్యంలో నిర్వహిచారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యాకపరమేశ్వరి దేవాలయం , పూల బజారు నందు సాయంత్రం 6 గంటలకు శ్రీ గోదాదేవి జన్మనక్షత్రం పుబ్బరోజున మహిళలందరికి అమ్మ వారికి సారెసమర్పణ కార్యక్రమం చేశారు. విగ్రహాలంకరణ కాంచీపురం,హైదారాబాద్ నుంచి వచ్చిన అలంకారభట్టారు స్వాములు చాలా వేభవంగా చేశారు. ఉత్సవాలలో మహిళలు 800 మంది ప్రసాదము, పసుపు, కుంకుమ, గాజులు, రవికెలు సంస్థ తరుపు ఇచ్చారు. శ్రీ గోదా విష్ను సహస్ర నామమండలి సభ్యులు మారం, లలిత, ధర్మరాజు, వాసవి, ఇటిక్యాల సరోజ, రమాలక్ష్మి, చంద్రకళ, శోభరాణి, అనురాధ, తులసి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా మహా సభలను విజయవంతం చేయ్యండి

గూడూరు, జనవరి 06, మనం న్యూస్: ప్రజా సమస్యల సరిస్కారం కోరుతూ మూడు రోజుల పాటు సీపీఎం ఆధ్వరంలో చేపడుతున్న జిల్లా 21వ మహా సభలను విజయ వంతం చేయాలని కోడుమూరు డివిజన్ సీఐటీయు కార్యదర్శి జే. మోహన్ కార్మిక సంఘాలకు సూచించారు.

శనివారం గూడూరు పట్టణంలో సీపీఎం మండల కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షతన మహా సభల పోస్టల్ విడుదల కార్యక్రమానికి జే. మోహన్ హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిస్కరించుటలో విఫలం చెందాయని, అందుకు నిరసనగా సీపీఎం ఆధ్వరంలో మూడు రోజుల పాటు కర్నూలు జిల్లాలో 21 వ మహా సభలు చేపడుతున్నట్లు వారు స్పష్టం చేసారు. ఈ నెల 10, 11, 12 న ఆలూరులో జరిగే మహా సభలను విజయవంతం చేసెందుకు కార్యకర్తలు, ప్రజా సంఘాల బారిగా తరలి రావాలన్నారు. నిత్యం ప్రజా సమస్యల కోసం సీపీఎం పార్టీ పోరాడుతుందని కావున ప్రతి ఒక్కరు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు అయ్యేవిధంగా మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండలం అధ్యక్షులు కే. రాజు, హమాలి సంఘం నాయకులు మునెప్ప, సుధాకర్, మాధవరంగడు, దేవరాజు, దేవాధానం, పి. సుధాకర్, రంగన్న, జెమ్స్ మరియు తధితరులు పాల్గొన్నారు.

తృటిలోతప్పిన పెను ప్రమాదం

- **స్టీరింగ్ కట్ అయి పత్తిచేనులోకి వెళ్లిన ఆర్టీసి బస్సు..**
- **80 మంది ప్రయాణికులు సురక్షితం..**
- **ప్రమాదం జరగడం ఇది రెండో సారి ..**

ఆస్పరి, జనవరి, 06,మనంన్యూస్: పత్తికొండ నుండి ఎమ్మిగనూరుకు వెళ్తున్న శ్రీ వీరభద్రస్వామి సర్వీసు ఆర్టీసి బస్సు కారుమంచి సమీపంలో స్టీరింగ్ కట్ కావడంతో రోడ్డు పక్కనున్న పత్తిచేనులోకి వెళ్లింది. శనివారం ఆస్పరి మండల పరిధిలోని కారుమంచి సమీపంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయిన ఆర్టీసి బస్సు డ్రైవర్ రాయప్ప చేతిలో ఉన్న స్టీరింగ్ కట్ కావడంతో పక్కనున్న దిమ్మెను తగిలి పత్తిచేనుఓలకి వెళ్లింది. అయితేప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో దాదాపు80 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది. బస్సును చాకచక్యంగా పొలాల్లోకి తీసుకెళ్లిన డ్రైవర్ను గ్రామస్థులు, ప్రయాణికులు అభినందించారు. ఇదే బస్సు గత నాలుగు నెలల క్రితం గుంతలోకి వెల్లగా దాదాపు నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మళ్లీ అదేబస్సుకు ప్రమాదం జరగడంతో బస్సు కండీషన్పై ప్రయాణికులు అనుమానం వ్యక్తం చేశారు.

కారు బైకు డీ

ఎమ్మిగనూరు (అర్బన్), జనవరి 06, మనం న్యూస్ : ఎమ్మిగనూరు ఆదోని జాతీయ రహదారిపై కారు, బైకు ఢీకొన్నాయి.ఈ ప్రమాదం లో ఆస్పరి మండలం బినిగెరి గ్రామస్తులు ఎమ్మిగనూరు జాతరకు వచ్చి, తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదం లో రంగన్న (25) తలకు తీవ్రంగా గాయమైంది.మరియు లక్ష్మీనారాయణ (22) కు కాలు విరగడం జరిగింది.వీరిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.అక్కడ చికిత్స అందించిన డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఉన్న స్థానికులు హెలిమెంట్ ధరించి ఉంటే ఈ ప్రమాదంలో రంగన్నాకు తల పగలకుండా ఉండేదని చెప్పారు.

నగరంలో సంప్రదాయ మత్స్యకారుల భవనం మంజూరు

- **శివరాత్రి పండుగకు భవన నిర్మాణానికి భూమిపూజ**
- **హాజరు కానున్న మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి మోపిదేవి**
- **ఎమ్మెల్యే ఎస్వీ మోహన్రెడ్డి వెల్లడి**

కర్నూలు, జనవరి05, మనం న్యూస్: నగరంలో సంప్రదాయ మత్స్యకారుల భవనం మంజూరు. శివరాత్రి పండుగకు భవన నిర్మాణానికి భూమి పూజ, హాజరు కానున్న మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి మోపిదేవి, ఎమ్మెల్యే మోహన్రెడ్డి వెల్లడించారు. శనివారం నగరంలోని ఎస్వీ కాంప్లెక్స్ లో కాన్ఫరోన్స్ హాలులో బెస్త, గంగపుత్ర, తెలుగు కులస్తుల సమావేశం జరిగింది.నగర శివారిలోని ఆదోనికి వెళ్లే దారిలో సంఘం కులస్తులు సంబందించి 1 ఎకర స్థలం వుంది. అందులో భవన నిర్మాణనికి ఎమ్మెల్యే మోహన్రెడ్డి రూ. 50 లక్షలు ప్వటక టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మోహన్రెడి మాట్లాడుతూ శివరాత్రి పండుగకు భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహి స్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెస్త, గంగపుత్ర, తెలుగు సంఘం సభ్యులు కపిలేశ్వరయ్య,అనీల్ కుమార్, కృష్ణ, రాజేంద్ర ప్రసాద్, మద్దిలేటి, రామన్న, నగరమణ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



మనం®
website: www.manamnews.com
CLASSIFIEDS(క్లాసిఫైడ్స్)
* website ప్రకటనలు ఉచితం
'మనం' దినపత్రికలో క్లాసిఫైడ్స్ ప్రకటనలు ఇవ్వండి. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందండి.
ప్రక్కచిత్రంలోని ప్రకటనల క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు సంప్రదించండి.
8247877009
4 లైన్ల ప్రకటనకు
కేవలం రూ॥ 300/-
ప్రతి అదనపు లైనుకు రూ.50/-

దినఫలం (జనవరి 7)

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం
(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కోసారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిధునం
(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య
(ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్ధాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల
(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం
(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం
(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం
(ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం
(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

మాటలకే పరిమితం అయిన జన్మభూమి



మాండ్రకు సమస్యలు తెలియచేస్తున్న వేంపెంట గ్రామస్థులు

పాములపాడు, జనవరి 06, మనం న్యూస్ః మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం మాటల తూటలతోగ్రామస్థులు నాయకులను,అధికారులను నిలదీయడం జరిగింది. గత 4జన్మభూమి కార్యక్రమాల్లో ఇచ్చిన సమస్యలను ఇంత వరకు పరిష్కరించకపోగా గ్రామస్థులను వర్గాలుగా విభజించారని మండిపడుతూ ప్రజలు అవేశంతో అందోళన చేశారు. మా సమస్యలకు పరిష్కరం చేప్పిన తరువాతేకార్యక్రమం మొదలు పెట్టాలని మొండిపట్టుపట్టగా నందికోట్కూర్ టీడీపీ ఇంచార్జీ మాండ్ర శివానంద రెడ్డి, పాములపాడు జెడ్‌పిటిసి దుష్యంత్ రెడ్డి కల్పించుకొని వారు అడిగే ప్రశ్నలకు అధికారి నుంచి సమాధానాలు, పరిష్కార మార్గం చెప్పించగా గ్రామస్థులు శాంతించారు. పవర్ ప్లాంట్‌దీక్షలు 1050రోజులు దాటుతున్న అధికారులు, నాయకులు వస్తున్నారూ..పోతున్నారూ..పరిష్కరం చేయడం లేదు. ఈ సమస్య కోర్టు పరిధిలో ఉందని,మాండ్ర శివానంద రెడ్డి అన్నారు. గుండాల వాగు, ఎదురు వాగులపై రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది కావున వంతెనలు నిర్మించాలి. వంతెనలు మంజూరూ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకపోతాను. కేసీ కాలువ కింద పంటలు వేసుకోవడానికి కాలువకు ఎప్పుడు నీరు వస్తుందో, ఎంత వరకు నీరు ఉంటుందని అధికారులు సరైనా సమాధానం చెప్పడం లేదు. 45రోజులు వరకు పుష్కలంగా నీరు ఉంటుందన్నారు. రుణమాఫీలు కాని రైతులు చాలా మంది ఉన్నారు. అధికారులు, బ్యాంక్ వారిని ఎన్నోసార్లు చెప్పి మొరపుట్టుకున్నాము.అధికారి సమాధానం ఇస్తూ ఆధార్ నెంబర్ టాలీ కావడం లేదు. మళ్లీ పరిశీలించి రైతు సహకార సంస్థకు పంపిస్తామన్నారు. మొక్కజొన్న డబ్బులు ఇంత వరకు రాలేదు. ముందు వేసిన వారికి రాలేదు కాని వెనుక వేసిన వారికి డబ్బులు వచ్చాయి. ప్రతి మొక్కజొన్న రైతు నుంచి మామూళ్ళు వసూలు చేశారని రైతులు తెలిపారు. వెంటనే బ్యాంకులో డబ్బులు పడేటట్లు చర్యలు తీసుకుంటామని నాయకులు, అధికారులు తెలిపారు. చంద్రన్న భీమాలో మామూళ్ళుకు పాల్పడుతున్నారు. గత జన్మభూమిలో ఫించన్, రేషన్ కార్డుల కోసం అర్జీలు ఇచ్చిన ఇంతవరకు ఇవ్వలేదు. ఈ జన్మభూమిలో అందరికి ఇస్తున్నామని రెవెన్యూ అధికారి తెలిపారు. గ్రామంలో మైనార్టీ కుటుంబాలు 70పైగా ఉన్నాయి. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు కార్పొరేషన్ లోన్లు ఇచ్చారు గాని మైనార్టీకి ఒక లోను కూడా ఇవ్వలేదు. బ్యాంకు వారితో మాట్లాడుతామన్నారు.సిసి రోడ్లు వేయడం మరిచారని తెలిపారు. చుక్కల భూములు పూర్వం నుంచి వంశపార్యంగా వస్తున్నాయి. వాటిని ఎలా చేయాలి. గ్రామంలో దేవాలయ అబివృద్ధి కావటం లేదని గ్రామ ప్రజలు తెలిపారు.చివరిగా మాండ్ర, దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి కుళాయి, ప్రతి వీధికి సిసి రోడ్డు, ప్రతిపేదవానికి ఫించన్, రేషన్, ఇల్లు ఏర్పాటు చేయడమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మస్తాన్ వలీ, నందికోట్కూర్ మార్కెట్ యార్డు చైర్మెన్ రమణ రెడ్డి, ఎంఆర్‌ఓ నాగేంద్ర రావు, ఇంచార్జీ ఎంపీడీఓ దశరథ రామయ్య, టిడిపి నాయకులు హరినాధ్ రెడ్డి, వెంకటేశ్వర రావు, శివ శంకర స్వామి, తిమ్మారెడ్డి, సర్పంచి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రారంభమైన వికలాంగుల క్రికెట్ పోటీలు



మ్యాచ్‌లో బౌలింగ్ వేస్తున్న దృశ్యం

కర్నూలు (హాస్పిటల్) , జనవరి 06, మనం న్యూస్ః మేక్ దెమ్ స్మైల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు శనివారం ఎ క్యాంప్‌లోని మాంటేసోరి హైస్కూల్‌లో ప్రార ంభించినట్లు మేక్ దెమ్ స్మైల్ అసోసియేషన్ ప్రసిడెంట్ అంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ సామాజంలో వికలాంగులు సామానమైన స్థితి, అలోసనలు, క్రీడలలలో రాణించాలని ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభిచామని అన్నారు. శనివారం జరిగిన మూడు మ్యాచ్‌లలో మొదటి మ్యాచ్ వెస్టు గోదావరి, విజయనగరం టీంలకు పోటీ జరగగా అందులో వెస్టు గోదావరి టీం 20 పరుగులతో గెలుపోందిందన్నారు. రెండవ మ్యాచ్ కర్నూలు జట్టు, విజయనగరం జట్లకు పోటీలో కర్నూలు జట్టు 8 వికెట్లా తెడాతో గెలుపోందిందన్నారు. మూడవ మ్యాచ్ వెస్టు గోదావరి, శ్రీకాకులం జట్ల మద్య పోటీ జరగగా వెస్టు గోదావరి జట్టు 5 వికెట్లా తెడాతో గెలుపోందిందన్నారు. ఆదివారం జరగబోయే ఫైనల్ మ్యాచ్ వెస్టు గోదావరి, కర్నూలు జట్ల మద్య జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోమేక్ దెమ్ స్మైల్ అసోసియేషన్ కమీటి సభ్యులు, వికలాంగులు తదితరుల పాల్గొన్నారు

విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కర్నూలు (సీటి),జనవరి 06, మనం న్యూస్ః క్రమశిక్షనతో విద్యాను అభ్యశించి చదువుకున్న విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువరావాలని కర్నూలు పార్లమేంట్ సభ్యురాలు బుట్టా రేణక అన్నారు. శనివారం స్థాని ఎస్‌ఎల్‌ఎన్ గార్డెన్స్‌లో రామయ విద్యా సంస్థల 09 వ వారోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపి బుట్టా రేణుకతో పాటు, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి , జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్క మిట్టా శ్రీనివాసులు హజరైయారు. ఈ సందర్భంగా ఎంపి బుట్టా రేణుక మాట్లాడుతూ బాలికల అన్ని రంగాలలో ముందు వుండాలని వారిని ప్రోత్సహిస్తున్న త ల్లిదండ్రులను అభినందించారు. క్రమశిక్షను మారు పేరు శ్రీరామయ్య విద్యా సంస్థలు అన్నారు. విద్యా సంస్థలను చక్కగా నిర్వహించి విద్యార్థులకు మంచి భవిష్యత్ కల్పిస్తున్న యాజమాన్యాన్ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో అందరూ పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పధకాలను ఉపయోగించుకొవాలని అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ వంతు భాద్యతగా పాల్గొని పరిశరాలను పరిశుభ్రంగా వుంచుకొవాలన్నారు. అనంతరం విద్యా సంస్థల కరెస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆడ పిల్లల భద్రతే లక్ష్యంగా చేసుకోని అమ్మాయిల కోసం ప్రత్యేక క్యాంపస్‌లో హస్టల్ వసతితో ఉన్నత స్థాయి విద్యాను అందిస్తున్నందుకు గర్వంగా వుందన్నారు. అనంతరం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించాన రామయ్య విద్యార్థులకు భహుమతులను ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమం విద్యా సంస్థల డైరెక్టర్ విద్యా గౌరి, జె.వి శ్రీనివాసులు, విశ్వవాని స్కూల్ డైరెక్టర్ మాధవి, అధ్యాపకులలు శేషయ్య, రవీ బాబు, ఆయిబ్ శేఖర్, రామకృష్ణ, రామ్మోహన్, తులసి, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

అంబేద్కర్ విగ్రహం విధ్వంసానికి కుట్ర

గూడూరు, జనవరి 06, మనం న్యూస్ : పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం విధ్వంసం చేసెందుకు గుర్తు తెలియని దుండగులు కుట్ర పన్నారు. శుక్రవారం అర్ధరాత్రి దుండగులు అంబేద్కర్ విగ్రహం యొక్కముందు భాగం రాళ్లతో కొట్టి పరారయ్యారు. స్థానిక దళిత సంఘాలు సమాచారం తెలుసుకుని పరిశీలించగా కుట్రపూరితంగానే విధ్వంసానికి పాల్పడ్డారని ఎమ్మార్పీఎస్ నాయకులు మణిరాజు ఆరోపించారు. అనంతరం విగ్రహానికి పాలభిశేఖం చేసి వారు మాట్లాడుతూ విధ్వంసానికి పాల్పడిన దుండగులను గుర్తించి కేసులు నమోదు విగ్రహం ముందు ఆందోళన చేపట్టారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



కోసిగి, జనవరి 06 (మనం న్యూస్) : కోసిగి మండల పరిధిలోని పల్లెపాడు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో స్థానిక పాఠశాల విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానిక పాఠశాల హెచ్ఎం శోభారాణి, సిబ్బంది ఆధ్వర్యంలో భరత నాట్యం, డ్యాన్సులు, నాటికలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అందులో ప్రధానంగా విద్యార్థినీలు చేసిన భరత నాట్యం, వినాయకుడికి పూజలు చేస్తూ వేసిన నృత్యాలు పలువురిని ఆకట్టు కున్నాయి. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలను తిలకించి అతిధులు శ్రీనివాస రెడ్డి, ముత్తురెడ్డి, రామిరెడ్డి, అధికారులు విద్యార్థినీలను అభినం దించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు దీటుగా నృత్యాలు చేస్తామని నిరూపించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మరో బాలిక మృతి



బళ్ళారి ఆస్పత్రిలో మృతి చెందిన బాలిక శ్రవంతి

హొళగుంద, జనవరి 6 (మనంన్యూస్): రోడ్డు ప్రమాదంలో గాయ పడి కర్నాటక బళ్ళారి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా కొత్తపేట గ్రామానికి చెందిన బాలిక శ్రవంతి(8) శనివారం మృతి చెందింది. ఆస్పరి మండలం చిన్నహొతూరు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎడుగురు మృతి చెందగా మరో 13 మంది గాయ పడిన విషయం విధితమే. ఎడుగురిలో తండ్రి నారయణ అక్కడిక్కడే మృతి చెందాడు. ఆదివారం శ్రవంతి ఆస్పత్రిలో చికిత్స పొందుతు మరణించింది. తల్లి సుంకమ్మ బళ్ళారి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమే పరిస్థితి విషమంగా ఉందని బంధు వర్గాలు తెలిపారు. చిన్నారి బాలిక శ్రవంతి మృతి చెందడంతో బంధువులు గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరు అయ్యారు.గ్రామానికి తీసుకోచ్చిన శవం ముందు పడి ఆర్థానాదాలు పట్టారు.కొత్తపేట గ్రామం శోకసంద్రంలో మునిగింది.

జన్మభూమిలో రసా బసా

మరుగుదొడ్ల నిర్మాణంలో బినామీల పై ఆగ్రహం



ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళలు



జన్మభూమి మా ఊరులో ప్రసంగిస్తున్న టీడీపీ జిల్లా కార్యదర్శి నాగేశ్వర్

ప్యాపిలి, జనవరి 06, మనం న్యూస్ : ప్యాపిలి మండలం బూర గల గ్రామంలో శనివారం జన్మ భూమి, మా ఊరు కార్యక్రమం రసాబాస గా మారింది. మరుగు దొడ్ల నిర్మాణంలో తమకు అన్యాయం జరిగిందంటూ మహి ళలు పంచాయతీ కార్యదర్శి ప్రాంచీస్, ఎంపీడీవో అమృతరాజు లను నిలదీశారు. మరుగుదొడ్ల నిర్మాణాలను నిజాయితీగా నిర్మించుకున్న తమ ఖాతాలో నగదు జమ కాకుండా మూడవ పార్టీ ఖాతాలో నగదు జమకావడం పై, ఆన్ లైన్ లో నిర్మాణ వివరాలను నమోదు చేయడంలో రూ.3 వేల వరకు మామూళ్లు తీసుకుంటున్నారని ఎంపీడీవోతో మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీడీవో మామూళ్లు తీసుకున్న వారి దగ్గరి నుండి నగదు ఇప్పిస్తామని విచారణ లో అవినీతి జరిగినట్లు రుజువు అయితే చర్యలు తప్పవని పేర్కొన్నారు. టీడీపీ జిల్లా కార్యదర్శి నాగేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభించిందని నేరుగా ప్రజల వద్దకే అధికారులందరూ వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, ప్రజల జన్మభూమిలో ఇచ్చిన అర్జీకి పరిష్కారం చూపాల్సిన బాధ్యత తమతో పాటు ప్రభుత్వ అధికారులపై ఉందని, సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు గోవింద్ సింగ్, నోడల్ అధికారి ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయాధికారి అల్లీ పీరా. వైద్యాధికారి చెన్నకేశవులు, పశువైద్యాధికారి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు రామ్మోహన్, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

గంజాహళ్లిలో ఐదవ విడత జన్మభూమి







గోనెగండ్ల జనవరి 06(మనం న్యూస్) : గోనెగండ్ల మండలంలో గంజాహళ్లి గ్రామములో ఐదొవ విడత జన్మభూమి నిర్వహించారు. ముందు గా స్కూల్ బాలికలతో మాతెలుగు తల్లి గీతాన్ని ఆలపించారు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి నవ్యంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గంజాహళ్లి గ్రామములో 405పింఛనులు వస్తున్నాయని నెలకు 4.50ల రూపాయలు వస్తున్నాయని, 60కొత్త పింఛన్లు మంజూరయ్యాయని వివరించారు టీడీపీ ప్రభుత్వం ఇంకా మంచి పతకాలు పొందేలా జన్మ భూమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.ఐతే కొందరు నాయకులూ దృష్ప్రచారాలు చేస్తున్నారని అలాం టివి ప్రజలకు హితవు పలికారు కొందరు పింఛనుక అర్హత కలిగిన వారు మధ్యవర్తులు డబ్బు లిచ్చి మోసపోయారని అలాంటి వారిని నమ్మొద్దని నేరుగా మీరే దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు.కాగా ఈ మధ్య ప్రమాదవ శాత్తు మరణించిన వారికి ఇదే గ్రామానికి చెందిన ముగ్గురికి చంద్రన్న భీమా కింద ఒక్కో క్కొక్కరికి 5లక్షల రూపాయలు అందాయని వచ్చే ఉగాదికి మైనార్టీ ముస్లిం కుటుంబాలకు మాదిరిగా ఎస్సీ అమ్మాయి కుటుంబాలకు 50వేల బీసీ అమ్మాయి కుటుంబాలకు 35వేల రూపాయలు అందిస్తామని అలాగే అయ్యకొండ 30లక్ష ల రూపాయలతో సీసీ రోడ్లు వేయించామని గంజా హళ్లి గ్రామానికి 15 ప్రపోజలు పెట్టమని 40రూపాయలతో కొత్తగా సీసీ రోడ్లు నిర్మిస్తామని, దీన్ని కచ్చితంగా జియో ట్యాగ్ చేసి 20,21 తేదీల లో గంజాహళ్లి గ్రామానికి మల్లి వస్తానని కొత్త సీసీ రోడ్లకు ప్రారంభం చేస్తామని అలాగే త్రాగు నీరు కోసం 25గంజాహళ్లి గ్రామానికి మంజూరయ్యాయని. త్వరలోనే పనులు పూర్తి చేయిస్తామని బైలుప్పల 25 అగ్రహారం 25లక్షలు చెప్పన త్రాగు నీటికి మూడు గ్రామాలకు దాదావు 75లక్షలు మంజూరయ్యాయని తెలిపారు.మండలంలోని 13గ్రామాలలో ఫిల్టర్ ద్వారా శాశ్వత మంచి నీరు అందిచందుకు 13కోట్ల విడుదల అయ్యాయని త్వరలోనే పనులు పూర్తి చేస్తామని కొత్తగా నిర్మించిన 7లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్ వాడి భవనాన్ని ప్రారంభించారు.గ్రామములో విద్యుత్ సబ్ స్టేషన్ దీన్ దయాల్ కింద 2.67కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమములు మండల కన్వీనర్ పార్వతమ్మ ,ప్రవకర్ నాయుడు,బేతాళ బడేసాబ్,సర్పంచు శ్రీనివాసులు ఎమ్మారో బల గణేష్ బృందం ఎంపీడీఓ నాగరాజు బృందం అంగన్‌వాడి బృందం విద్యుత్ ఎఇ డిఇ ఈడీ ఎడిలు డాక్టర్ చంద్రకాంత బృందం అగ్రకల్చర్ సరితా బృందం గ్రామ మండల నాయకులూ రంగారెడ్డి, దేవేంద్ర, వెంకటేష్, పాల్గొన్నారు.

అభివృద్ధి టీడీపీకే సాధ్యం

- అభివృద్ధి పనులు చేయించాలంటే టీడీపీ అధికారంలో ఉండాలి
- అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని వెల్లడి
- అర్హులకు రేషన్ కార్డులు, స్కాలర్ షిప్‌లు పంపిణీ



మాట్లాడుతున్న శ్రీనివాస రెడ్డి



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

కోసిగి, జనవరి 06 (మనం న్యూస్) : రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందు తుందంటే అందుకు కారణం టీడీపీ అని, అభివృద్ధి పనులు చేయించాలంటే కేవలం టీడీపీ కే సాధ్యమని టీడీపీ జిల్లా ప్రధాన కార్య దర్శి పాలకుర్తి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం కోసిగి మండల పరిధిలోని జంపా పురం గ్రామంలో ఇంఛార్జి తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి, పల్లెపాడు లో ఎంపీడీఓ వరాలక్ష్మి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచు లు చంద్ర, భావానీల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కార్యక్రమా న్ని ముఖ్యమంత్రి సందేశం తో ప్రారంభించారు. పల్లెపాడులో జరిగిన కార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విచ్చేసి ప్రసం గించారు. ముందుగా ప్రభుత్వం అర్హులైన వారికి మంజూరి చేసినఆ రేషన్ కార్డులు, చంద్రన్న భీమా చెక్కు, స్కాలర్ షిప్ మంజూరు పత్రాలను అతిధులు అందజేశారు. అనంతరం శ్రీనివాసరెడ్డి, కోసిగి సర్పంచ్ ముత్తురెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు రామిరెడ్డి మాట్లాడారు. పల్లెపాడు గ్రామానికి 67 గృహాలు మంజూరీ చేశామని, మరో 30 గృహాలు మంజూరు చేయిస్తామని చెప్పారు. మండలంలో ఓడీఎఫ్ గ్రామాలను ఎన్నుకోగా ఉత్తమ ఓడీఎఫ్ గ్రామంగా పల్లెపాడు ఎంపీక కావడం హర్షించదగ్గ విషయ మన్నారు. గ్రామానికి 45 కొత్త రేషన్ కార్డులు, 38 పింఛన్లు మంజూరు చేయించామన్నారు. గ్రామంలో ఇప్పటిదాకా రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు చేయించామని, మరో రూ.30 లక్షలు విడుదల చేయించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయించి మట్టిరోడ్లు లేని గ్రామంగా మారుస్తామని వారు చెప్పారు. అనంతరం ఇంఛార్జి తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి మాట్లాడు తూ ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించు కోవాలను సూచించారు. ఇప్పటిదాకా రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నోడల అధికారి రవీంద్రనాథ రెడ్డి, హౌసింగ్ డీఈ సంజీవ రాయుడు, ఎంఈఓ ఆంజనేయులు, ఈఓపీఆర్డీ అయ్యన్న, ఇంజనీర్లు యుగంధర్ రెడ్డి, రమణ, అనుమంతు, ఏపీఎం రమేష్, ఏపీఓ మనోహర్, ఈసీ యశోధర రావు, నాయకులు వక్రాని వెంకటేష్, మారెప్ప, జ్ఞానేష్, అనంత సేనా రెడ్డి, కృష్ణరెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

కన్నులపండువగా బనశంకరీదేవి కుంభోత్సవం



పూజలు చేస్తున్న టిడిపి నాయకులు



పూజలందుకుంటున్న బనశంకరీదేవి



కుంభాలతో తరలివస్తున్న భక్తులు

కౌతాళం, జనవరి6 (మనం న్యూస్): మండల పరిధిలోని సుళేకేరి గ్రామంలో వెలసిన బనశంకరీదేవి(బందమ్మవ్వ) కుంభోత్సవం శనివారం అశేష భక్తుల సమక్షంలో కన్నుల పండువగా జరిగాయి. ఆలయ అర్చకులు దేవికి సుప్రభాతసేవ, ఆకుపూజ, దీపారాధన, మహాగణరాధన, మహా మంగళహారతి వంటి పూజలను శాస్త్రబద్దంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి దేవిని దర్శించుకున్నారు. ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, ఉరుకుంద ఈరన్న మాజీ చైర్మెన్ చెన్నబసప్ప, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు వెంకటపతిరాజు, మండల టిడిపి నాయకుడు సుధీర్‌రెడ్డిలు దేవిని దర్శించుకున్నారు. వారికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డప్పు వాయిద్యాలు, మేళతాలాల నడుమ మహిళలు కుంభాలతో తరలివచ్చి దేవికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకు న్నారు. ఉత్సవాల సందర్బంగా ఆలయంతో పాటు ప్రధాన వీధులను విద్యుత్ దీపాలతో సుంద రంగా అలంకరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపిటిసి దేవిరెడ్డి, మండల టిడిపి నాయకులు రామలింగ, శ్రీధర్, గ్రామ పెద్దలు ఈరన్న, బుడుదొడ్డప్ప, వెంకోబలుపాల్గొన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సుబ్రమణ్యంరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు.

నగరం అభివృద్ధిలో ముందుండాలి : ఎంపీ



ఫోటో: విద్యార్థులతో ముచ్చటిస్తున్న కమీషనర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బుట్టా రేణుక

కర్నూలు (కార్పొరేషన్), జనవరి 06, మనం న్యూస్ : రాష్ట్రంలోనే అన్ని జిల్లాల కన్నా కర్నూలు నగరం అభివృద్ధిలో ముందుండాలని ఎంపీ బుట్టారేణుక అన్నారు. శనివారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా 13,14 వార్డులలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి తో ఎంపీ బుట్టారేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే ఎంతో కృషి చేస్తుందన్నారు. అందరూ తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలన్నారు. ఉపాధి కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను తెస్తుందన్నారు. వ్యాపారాలు చేసుకునేందుకు కూడా లోన్ లను అందిస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరాన్ని సమస్యలు లేని నగరంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. వార్డులలో ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకరావాలన్నారు. నెలరోజుల లోపు సమస్యను పరిష్కరించే ందుకు కృషి చేస్తామన్నారు. నగరంలో తాగు నీటి సమస్య లేకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. నగరంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇస్తున్నామని, అర్హు లందరూ కోచింగ్ తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ హరినాథ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని నగారన్ని పరిశుభ్రత నగరంగా తీర్చిదిద్దాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరు పరిసరాలలో మొక్కలను నాటుకోవాలన్నారు. అనంతరం అంగన్ వాడీ పిల్లలతో ఆంగ్లంలో పద్యాలను చెప్పించారు మరియు విద్యార్థిని విద్యార్థులచే నృత్యాలు చేయించి అలరించారు. అందరిచేత జన్మభూమి ప్రతిజ్ఞను చేయించి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం ఆయా వార్డులలోని గర్భిణీ స్త్రీలను ఎమ్మెల్యే, కమీషనర్‌ల చేతుల మీదుగా శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి

ఆలయాలలో పూజలు

కౌతాళం, జనవరి6 (మనం న్యూస్):కౌతాళం మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం భక్తుల సందడి నెలకొంది. మండల కేంద్రమైన కౌతాళంలోని ఆంజనేయస్వామి ఆలయం, వెంకటేశ్వరస్వామి ఆలయాలలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములకు సుప్రభాతసేవ, దీపారాధన, ఆకుపూజ, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి వంటి పూజలను నిర్వహించారు. స్వాములను అర్చకులు వెండి ఆభరణాలతో అలంకరించారు. కౌతాళంతో పాటు హాల్వి, బుడుములదొడ్డి, అగసలదిన్నె, ఎరి గేరి, కుంటనహాల్ గ్రామాలలోను పూజలు నిర్వహిం చారు. ఈ సందర్బంగా స్వాముల పల్లకి మహోత్సవాలు కన్నుల పండువ గా జరిగాయి. అనంతరం భక్తులకు నిర్వా హకులు అన్న దాన కార్యక్ర మాన్ని నిర్వహించారు.



టీడీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యం



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న డి. విష్ణువర్ధన్‌రెడ్డి

గూడూరు, జనవరి 06, మనం న్యూస్: తెలుగు దేశం ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని నియోజకవర్గ ఇన్‌చార్జీ డి. విష్ణువర్ధన్‌రెడ్డిస్పష్టం చేసారు. ఐదవ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఆర్ కానాపురం గ్రామంలో సర్పంచు పి. మద్దిలేటి అధ్యక్షతన నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా డి. విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ కే ఈశ్వరమ్మ, జన్మభూమి సభ ప్రత్యేక అధికారి కళ్యాణ్, గూడూరు నగరపంచాయితీ చైర్ పర్సన్ కే రామంజినేయులు, మాజి జెడ్పిటీసీ సభ్యులు ఎల్ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు కరుణాకర్ రాజు, ఎల్ఎల్సీ చైర్మెన్ పోలకల్ చిన్న కొండయ్య, మండల కన్వీనర్ నాగ లాపురం సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగావిష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపట్టి తక్షణమే ప్రజా సమస్యలను పరిస్కరిం చెందుకు వేధికగా రూపు దాల్చిందన్నారు. కావున ప్రతి ఒక్కరు పవిత్రమైన జన్మభూమి మా ఊరు కార్యక్రమం లో పాల్గొని వారి యొక్క సమస్యలు తెలుపుతూ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని వారన్నారు. ధరకాస్తులను సంబందిత శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ నెల 11లో మంజూరు చేస్తామని డి. విష్ణువర్ధన్ రెడ్డి గ్రామస్తులకు గుర్తు చేసారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్, రేషన్ కార్డులు, సాధికార మిత్ర పత్రాలను లబ్ధిదారులకు అధికారుల సమక్షంలో డి విష్ణువర్ధన్ రెడ్డి అందజేసారు.

సొంత నిధులతో స్మశాన స్థలం ఏర్పాటు

ఆర్. కానాపురం గ్రామంలో స్మశాన వాటిక స్థలం తక్కువగా ఉండటంతో గ్రామస్తులు ఇబ్బందులకు గురైతున్నారని అధనంగా స్థలం ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచు పి మద్దిలేటి జన్మభూమి సభ దృష్టికి తీసుకురాగ స్పందిన విష్ణువర్ధన్ రెడి గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు గుర్తించి స్మశాన స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని లేని యెడల తన సొంత నిధులతో అవసరమైనంత స్థలంను కొనుగోలుకు సిద్దంగా ఉన్నట్లు వారు అభిప్రాయ పడ్డారు.టీడీపీని బలహీన పరిచెందుకు కుట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో కోడుమూరు నియోజకవర్గాన్ని ఇన్‌చార్జిగా తాను అభివృద్ధి పథకంలో ముందుకు సాగుతున్నామని, అయితే కొంత మంది దొంగ నేతలు టీడీపీ పార్టిలో చేరి పార్టిని బలహీన పరిచే కుట్ర జరుగుతుందని వ్యతిరేఖ వర్గాన్ని ఉద్దేశించి వారు మండిపడ్డారు. రైతాంగాన్ని ఆదుకునెందుకు ప్రతి యేట ఆయకట్టు రైతులకు సాగు నీరు అందిస్తుంటే ఇతర పార్టి నాయకులతో కుమ్మక్కై తనకు మంచి పేరు వస్తుందన్న అక్కసుతో ఇతర పార్టీలతో అడ్డుకునె ప్రయత్నం చేస్తున్నారని వారు చెప్పారు. తాను ఎన్నడు అధికార దాహంతో రాజకీయాల్లోకి రాలేదని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్లు వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ శివశంకర్ నాయక్, వ్యవసాయ అధికారిణి మాధురి, టీడీపీ నాయకులు పెంచికలపాడు బికే. కృష్ణ, గుడిపాడు మహేశ్వరెడ్డి, మన్యం కొండ, చనుగొండ్ల వీరన్న, గిడ్డయ్య, పెంచికలపాడు అలీఫ్, బుజ్జిరెడ్డి, సీతారామిరెడ్డి టీడీపీ నాయకలు తధితరులు పాల్గొన్నారు.

రైతుల నిరీక్షణా ఫలితమే
సిద్ధాపురం ఎత్తిపోతల పథకం





ఆత్మకూరు, జనవరి 06 (మనం న్యూస్) : కరువుతో రైతులు కన్నీళ్ళు పెట్టారు.. ప్రకృతి కరుణించలేదు. సమీపంలో కృష్ణా నది ప్రవహిస్తున్న సాగు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీటితో నిండిన సిద్ధాపురం చెరువు నీరు క్రింద ఆయకట్టు మాత్రమే పంటలు పండిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. రైతుల కష్టాలను చూసిన అప్పటి మాజీ మంత్రి బుడ్డా వెంగళ రెడ్డి రైతుల కష్టాలను తీర్చే ప్రయత్నంలో భాగంగా వచ్చిన ఆలోచనే సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం. స్వాతంత్ర్యానికి పూర్వం సుమారు 1910 లో సిద్ధాపురం చెరువును అప్పటి ఆంగ్లేయులు నిర్మించినట్లు తెలుస్తుంది. ఈ చెరువుకు కృష్ణా నది నీటితో నింపితే మండలంలోని 10 గ్రామాలలో భూగర్భ జలాల అభివృద్ధితో పాటు, సాగునీరు, త్రాగునీరు సమృద్ధిగా ఉంటుందన్న ఆలోచనతో అప్పటి నాయకులు సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం సాధించాలన్న తపనతో ముందుకు కదిలారు.

30 యేళ్ళ నిరీక్షణ నేడు నేరవేరింది :

బుడ్డా వెంగళ రెడ్డి, ఏరాసు ప్రతా పరెడ్డి, బుడ్డా సీతారామిరెడ్డిలు ఈ ప్రాజెక్టును సాధించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. రైతుల కష్టాలను, మండలంలో నెలకొన్న కరువును చూసి ఎమ్యేల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించి, ఒప్పించి రూ.120 కోట్ల వ్యయంతో 25000 ఎకరాలకు సాగు నీరు అందే విధంగా ప్రాజెక్టును త్వరిత గతిన నిర్మాణం పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకున్నారు. వెలుగోడు రిజ ర్వాయర్ నుండి ఎత్తిపోతల ద్వారా సిద్ధాపురం చెరువుకు నీటిని చేర్చే విధంగా ఏర్పాటు చేశారు. సిద్ధాపురం, సిద్ధపల్లె, ముష్టపల్లె, వెంకటాపురం, తాండా, క్రిష్ణాపురం గ్రామ పోలాల్లో బంగారు పంటలు పండి రైతులు ఆర్ధికంగా పురోభివృద్ధి చెంది ఏ విధంగా ఉండాలనే తపనతో ఎంతో కష్ట పడి ఈ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసినట్లు తెలు స్తుంది.

100యేళ్ళ చెరువుకు మహార్ధశ :

స్వాతంత్ర్యానికి పూర్వం సుమారు 1910 లో సిద్ధాపురం చెరువును అప్పటి ఆంగ్లేయులు నిర్మించిన ఈ చెరువు నల్లమల అరణ్యంలో కురిసిన వర్షాల ద్వారా వచ్చిన వర్షపు నీటితో నిండుతుంది. ఈ చెరువు పూర్తి స్థాయి నీటి మట్టం 665 ఎమ్‌సిఎఫ్‌టి. చెరువు నీటితో సుమారు 2000 ఎకరాలు మాత్రమే అతి కష్టం మీద సాగు చేసే వీలుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రకృతి సహకరించని సమయంలో రైతులు తీవ్ర కరువును చవి చూసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. రైతుల కష్ట, నష్టాలు చూసిన ఎమ్యేల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఈ వందేళ్ళ చెరువుకు మహార్ధశ తీసుకు వచ్చారు. ఎత్తిపోతల పనులను పూర్తి చేయించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టాడు. ఈ ప్రాజెక్టు సాధన కోసం ముగ్గురు ఎమ్యేల్యేలు అహర్నిశలు శ్రమించినప్పటికి, అప్పుడున్న పరిస్థి తుల దృష్ట్యా సిద్ధాపురం చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ పను లు చేపట్ట లేక పోయారు. ఏది ఏమైనా ఈ ప్రాజెక్టు సాధనతో ఆత్మకూరు మండలంలోని దాదాపు అన్ని గ్రామాలు సాగునీరు, త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





జన్మభూమిలో సమస్యలు వెల్లువ

హొళగుంద,జనవరి 6(మనంన్యూస్): జన్మభూమి కార్యక్రమంలో ప్రజా సమస్యల పె ప్రజలు అధికారులకు వినతి పత్రం అందించారు. మండలంలోని శనివారం సమ్మతగేరి,కోగిలతోట గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివారు. ప్రభుత్వంప్రవేశ పెట్టిన వివిధ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లో టీంలుగా గ్రామ సభలను నిర్వహించిన అధికారులు ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్‌కార్డులు,ఈ పాస్ బుక్‌లను తహశీల్దార్ సతీష్ పంపిణి చేశారు.ఎంపిడిఓ మేరి గర్బవతులకు శ్రీమంతం చేశారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి లక్ష్మిప్రసాద్,ఎంఈఓ మహబూబ్‌జాన్,ఎఓ నరేంద్రకుమార్, ఎఈలు,వివిధ శాఖాధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఈ పాస్ బుక్‌ను అందిస్తున్నా తహశీల్దార్ సతీష్

వెనుకబడ్డ గ్రామాల అభివృద్ధి చెందితే దేశాభివృద్ధి



బనగానపల్లె, జనవరి 06, మనం న్యూస్ : నియోజకవర్గ కేంద్రానికి అతి సమీపంలోనే తమ్మడపల్లి గ్రామం ఇకపై మట్టి రోడ్డు కనిపించవని ఎమ్మెల్యే బి.జనార్ధన్రెడ్డి అన్నారు కార్యక్రమంలో భాగంగా తమ్మడపల్లి గ్రామం లో ఏర్పాటుచేసిన జన్మభూమి సమావేశంలో ఎమ్మెల్యే ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలకు నివృత్తి కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి సమీపంలో ఒక గ్రామం ఉండటంతో అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నారు. సంకల్పం, పట్టుదల తనకుందన్నారు. తాను చేస్తున్న అభివృద్ధి గురించి ప్రతి పక్షం వారు కళ్లతో చూడకుండా అభివృద్ధి పై విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. తమ్మనపల్లె గ్రామం లో ఇప్పటికే రూ 35 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. అలాగే గ్రామంలోని అన్ని రోడ్లను సీసీ రోడ్లు గా మార్చేందుకు రూ 2 కోట్లు అవసరమని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం కు పంపిన ప్రతిపాదనల మూలంగా రూ కోటి 50 లక్షలు మంజూరయ్యాయని, మరో 50 లక్షలు మంజూరు చేస్తే సరిపోతుంది కదా అని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. వెంటనే పనులు ముందు మొదలు పెట్టాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అన్ని రోడ్లకు మహర్దశ వచ్చినట్లయింది. మునుపెన్నడూ లేనివిధంగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అలాగే జబ్బల దీన్నే, నిలువు గండ్ల, రాళ్ళ కొత్తూరు గ్రామాలలో నీటి సమస్యలు అధిగమించేందుకు లక్షలాది రూపాయలతో సమస్యలను తీర్చడం జరుగుతుంది అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తాసిల్దారు నూకరాజు, పంచాయతీరాజ్ నాగ శ్రీనివాసు లు, వీఆర్వోలు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చరాదు



కర్నూలు (సీటి), జనవరి 06, మనంన్యూస్ః వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమేంట్లో ప్రస్తావించడం ఎంపి బుట్టా రేణుకకు తగదని టీఎస్ఎఫ్ నాయకులు విమర్శించారు. శనివారం స్థానిక బుట్టా రేణుక ఇంటి ముందు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమేంట్లో ఎంపి మాట్లాడడాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా కార్యక్రమంలో చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్ఎఫ్ డిస్టిక్ సెక్రెటరి పి. వెంకటేష్ మాట్లాడుతూ ఏపిలో 40 లక్షల మంది గిరిజనుల విద్యా, ఉపాది లేక సమాజంలో ఎన్నో అవమానాలు దొపిడికి గురవుతున్న ఎ రోజు గిరిజనులకు మద్దతుగా పార్లమేంట్లో మాట్లాడని బుట్టా రేణుక కేవలం ఓట్ల కోసమే కులాల మద్య చిచ్చు పెడుతూ అవగాహన లేని వాఖ్యలు చేస్తున్నారు అని మండి పడ్డారు. ఎంపి పదవి నుండి ఆమెను భర్తరఫ్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి వై. రాజు, టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్ గుండాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు గురై వివాహితకు అస్వస్థత



దేవనకొండ జనవరి 06 మనం న్యూస్ః మండల ఫరిదిలోని బంటుపల్లి గ్రామంలో బాల గౌడ్ బార్య చంద్రమ్మ అనే వివాహిత మహిళకు విధ్యుత్ షాక్‌కు గురై ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.వివరాల మేరకు గ్రామంలో విధ్యుత్ లైన్ సరిగా లేదని గ్రామంలోని ప్రతి ఇంటికి విధ్యుత్ షాక్ న్యూట్రల్ సరఫరా అవుతుందని దీంతో అనేక మార్లు గ్రామంలోని ప్రజలు విధ్యుత్ షాక్‌కు గురి కావడం జరుగుతుందన్నారు.ఇందులో బాగంగానే శనివారం రాత్రి తమ ఇంటికి విధ్యుత్ సరఫరా కావడంతో చంద్రమ్మ విధ్యుత్ షాక్‌కు గురై ప్రాణాపాయ స్థితి నుంచి బయట పటిందన్నారు.ఈ విషయాన్ని పలు మార్లు విధ్యుత్ సంబందిత అధికారులకు తెలుయజేసినా కూడ పట్టించుకోవడం లేదని విధ్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించకపోతే తగు చర్యలు తీసుకోకపోతే ఎప్పుడు ఎవరి ప్రాణాలు పోతాయోనని ప్రజలు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.

చంద్రన్న భిమాను సద్వినియోగం చేసుకోండి



హౌళగుంద జనవరి 6(మనంన్యూస్)ః చంద్రన్న భిమాను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండలకన్వినర్ తిప్పయ్య,అన్నారు.ఇటివల గుండెపోటుతో మరణించిన రాజసాబ్ కుటుంబ సభ్యుల్లో నామిని అయిన సబిరాకురూ.5000 నగదును అందించారు.రూ.1.95 లక్షలు ఆకౌంట్‌లో జమ చేశ్తారన్నారు.ప్రభుత్వం పేద ప్రజల అభ్యునికి పాటు పడుతుంబని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నాయకులు పంపాపతి, పీరన్న, సురేష్,జంబన్న తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకులకు కనిస మర్యాద ఇవ్వని టీడీపీ

కర్నూలు (సీటి), జనవరి 06, మనం న్యూస్ః మొదటి నుంచి భాగస్వాయ్యంగా వున్న బిజెపికి రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ సరైన మర్యాద ఇవ్వడం లేదని రాష్ట బిజెపి వైస్ ప్రెసిడెంట్ కపిలేశ్వరయ్య ఆవేదన చేందారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోను, రాష్టంలోను బిజెపి పట్ట టీడీపీ వ్వవహరా శైలి పూర్తిగా అభ్యంతర కరం అన్నారు. ప్రతిష్టాత్మకంగా టీడీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో ఎక్కడా బిజెపికి, బిజెపి నాయకులకు గౌరవం లభించడం లేదన్నారు. జిల్లాలో జరుగుతున్న ముఖ్య మంత్రి పర్యటన నేపధ్యంలో బిజెపి నాయకులకు ఎవరికి ఆహ్వానం లేక పోవండం అగ్రహనికి గురి చేస్తుందన్నారు. కేంద్ర నిధులలో అమలు అవుతున్న పథకాలలో ప్రధాని మోడి పేరును ప్రస్థావించకుండా సోంత పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారు అని హెద్దేవ చేశారు. పార్టీ ఫీర్యాయింపులకు పాల్పడిన చోట, మోటా నాయకులకు గల్లి లిడర్లకు ఇచ్చిన ప్రాముఖ్య తమకి ఇవ్వడం లేదని బిజెపి శ్రెణులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు అన్నారు. టీడీపీ ప్రవర్తన ఇలాగే వుంటే భవిష్యత్‌లో ముల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

ఉచిత మినరల్ వాటర్

బేతంచెర్ల, జనవరి 06,మనం న్యూస్ : బేతంచెర్ల మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామ ప్రజలకు ఉచిత మినరల్ వాటర్ ప్లాంటు ను బుగ్గన సంజీవ రెడ్డి ప్రారంభించారు.బేతంచెర్ల పెద్దాయన గా పిలవబడే కీర్తిశేషులు బుగ్గన మురళీధర్ రెడ్డి జ్ఞాపకార్థం దాదాపుగా 6 లక్షల రూపాయలతో మినరల్ ప్లాంటు పునర్నిర్మించి గ్రామం లోని పేద ప్రజలు పట్టణాల్లోని ప్రజలకు ఏ మాత్రం తీసిపోకుండా స్వచ్ఛ మైన మంచి నీటిని ప్రజలకు అందించి,ఆయుఃప్రమాణాలు పెంచాలనే ఒక దృఢ సంకల్పంతో ఆయన కుమారుడు బుగ్గన సంజీవ రెడ్డి, పెద్దాయన భార్య శ్రీమతి రాధమ్మ శనివారం ప్రారంభించారు.ఈ బృహత్కార్యక్రమములో పెద్దాయన మనుమడు ప్రహ్లాద రెడ్డి, మనుమరాలు, కుటుంబ సభ్యులతో పాటుగౌరు రామిరెడ్డి, సీనియర్ నాయకులు పోలూరు భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, రాఘవ రెడ్డి,మండల కన్వీనర్ అశోక్ కుమార్,ప్రసన్న లక్ష్మీ,రమణ, భూమా రెడ్డి,యుగంధర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

రూ. 1000 కోట్లతో కార్పొరేషన్ కావాలి

కర్నూలు (సీటి), జనవరి 06, మనం న్యూస్ః రాష్ట్రంలో సూమారు కోన్ని లక్షల జనాబా వున్న సగర, ఉప్పర సంక్షేమం పట్లా ప్రభుత్వం సీత కన్ను వేసిందని సగర, ఉప్పర సంఘం రాష్ట్ర నాయకులు యు. సురేష్ బాబు, మండి పడ్డారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సగర, ఉప్పరులు అభివృద్ధికి ప్రభుత్వం తూతూ మంత్రంగా పెడరేషన్ ఏర్పాటు చేసి చెయి దులుపుకుంది అన్నారు. నేటి రాష్ట్రంలో ఎంతో మంది గ్రూపులగా ఏర్పాడి పెడరేషన్‌ల్లను ఏర్పాటు చేసుకున్న సబ్సిడిని విడుదలలో మాత్రం జాప్యం చేస్తున్నారు అన్నారు. సగర, ఉప్పరలకు ఫెడరేషన్ వద్దని రూపాయలు 1000 కోట్లతో ప్రత్యే కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న ఎన్నికలలో ప్రభుత్వంని తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన : బుట్ట రేణుక



కర్నూలు (సిటీ), జనవరి 06, మనం న్యూస్ : స్థానిక కర్నూలు నగరంలో ఉన్నటువంటి కర్నూలు పార్లమెంట్ సభ్యురాలు బుట్ట రేణుక కార్యాలయం నందు బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా బీసి సంక్షేమ సంఘము జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్టా శ్రీనివాసులు, బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థి సంఘము. వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ. రామకృష్ణరాష్ట్ర అధ్యక్షులు వంకిరీ రామచంద్రుడు మాట్లాడుతూ బీసీల హక్కులకోసం రిజర్వేషన్లు ల కోసం ,విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామని వారు అన్నారు అనంతరం ఎ.జూ బుట్ట రేణుక గారు మాట్లాడుతూ బీసీ సమస్యల ల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘము రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఎ. రాంబాబు,జిల్లా అధ్యక్షుడు విజయ్, విద్యార్గి సంఘము ఉపాధ్యక్షుడు ఉదయ్,జిల్లా సహాయ కార్యదర్శి షేక్ రియాజ్, తదితరులు పాల్గోన్నారు

బాధిత కుటుంబాలను అదుకోవాలని అందోళన

హౌళగుంద,జనవరి 6(మనంన్యూస్)ః మండలంలోని కోత్తపేట గ్రామానికి చెందిన కూలీలు రోడ్డు ప్రమాదంలోఈనెల 2 తేది ఎడుగురు,ఆదివారం మరో బాలిక శ్రవంతి మృతి చెందిన వారి కుంటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి మాజి ఎంపిటిసి భిమన్న, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.మొత్తం 8 మందిమృతి వారిని పలకరించే నాథడు కరువెయ్యారని విమర్సించారు.గాయపడినవారికి రూ.5 లక్షలు,మృతి చెందీనకుంటుంబ సభ్యులకు రూ. 0లక్షలు ఎక్స్‌గ్రేసియాను ప్రకటించాలని డిమాండ్ చేశారు.



(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

యూపీఎస్సీలో వివిధ పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. కాంట్రాక్ట్, తాత్కాలిక పద్ధతిలో అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు - ఖాళీలు:

1. **అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్:** 4 పోస్టులు
2. **అసిస్టెంట్ డైరెక్టర్:** 3 పోస్టులు
3. **డిప్యూటీ డైరెక్టర్:** 1 పోస్టు
4. **అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్):** 1 పోస్టు

- **వయోపరిమితి:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు 40 ఏళ్లు, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు 35 ఏళ్లు, డిప్యూటీ డైరెక్టర్‌కు 43 ఏళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు 55 ఏళ్లు మించరాదు.
- **అర్హతలు:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా తత్సమానం. అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా లేదా హిందీ మీడియంలో చదివుండాలి. హిందీ స్టెనోగ్రఫీలో ఏడాది డిప్లొమా చేసి ఉండాలి. డిప్యూటీ డైరెక్టర్ పోస్టుకు బీటెక్ లేదా బీఈ ఉత్తీర్ణత లేదా తత్సమానం. అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుకు బీఈ/బీటెక్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు రుసుం:** రూ.25 ఎస్‌బీఐ బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/ఆన్‌లైన్ విధానం/నగదు చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/మహిళలకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 11, 2018
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

ఎన్ఐటీ - పాట్నాలో టీచింగ్ పోస్టులు


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - పాట్నా.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అసిస్టెంట్ ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/ప్రొఫెసర్
- **మొత్తం ఖాళీలు:** 122
- **ఖాళీలున్న విభాగాలు:** సివిల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్/ఆర్కిటెక్చర్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.

వేతన శ్రేణి:

- **అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్):** రూ.15,600- రూ.39,100, గ్రేడ్ పే- 6000
- **అసిస్టెంట్ ప్రొఫెసర్:** రూ.15,600-రూ.39,100, గ్రేడ్ పే- 8000
- **అసోసియేట్ ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-9500
- ప్రొఫెసర్: రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-10500
- ప్రొఫెసర్ (హెచ్ఏజీ): రూ.67,000 - రూ.79,000
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాల జత చేసి ద డైరెక్టర్, ఎన్ఐటీ పాట్నా, అశోక్ రాజపాత్, పాట్నా-800005కు స్పీడ్/రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.600, ఎస్సీ, ఎస్టీలకు రూ.300
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** జనవరి 22, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేది:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.nitp.ac.in

నిమ్‌హాన్స్‌లో డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్.. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** 4
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత.
- **వయోపరిమితి:** 40 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** నెలకు 60,000
- **ఫీజు:** ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు 500
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తిచేసిన దరఖాస్తును, సర్టిఫికెట్లను 'ది రిజిస్ట్రార్, ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్, పీబీనెంబర్ 2900, హోసూర్ రోడ్, బెంగళూరు-560029, ఇండియా' కు పంపాలి. ■ **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 20, 2018
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

ఎస్‌బీఐలో 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు


స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- డిప్యూటీ మేనేజర్/మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్)
- **అర్హత:** సీఏ/సీఐఎస్ఏ ఉత్తీర్ణత. ఏదైనా బ్యాంకులో కనీసం రెండేళ్ల పని అనుభవంతోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **రాత పరీక్ష తేది:** ఫిబ్రవరి 25, 2018
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** 600
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 28, 2017
- **వెబ్‌సైట్:** www.sbi.co.in

ఈసీజీసీలో 32 పీవో పోస్టులు

ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీజీసీ) ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)**
- **మొత్తం పోస్టులు:** 32
- **విభాగాల వారీ ఖాళీలు:** అకౌంట్స్-5, లీగల్-5, కంపెనీ సెక్రటరీ 1, యాక్చుయరీ-2, ఐటీ-2, ఎకనామిక్స్-2, కామర్స్-3, జనరలిస్ట్- 12.
- **అర్హత:** బీఈ/బీటెక్/ఎంసీఏ/ఎంఏ/సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఏసీఎస్/ఎల్ఎల్‌బీ/ఎల్ఎల్ఎం ఉత్తీర్ణత.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు ఉంటుంది.
- **వేతన శ్రేణి:** రూ.32,795 - రూ.55335
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.600
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** జనవరి 15, 2018
- **ఆన్‌లైన్ పరీక్ష:** ఫిబ్రవరి 2018
- **వెబ్‌సైట్:** www.ecgc.in



ఎన్ఐటీ సూరత్‌లో టీచింగ్ పోస్టులు

సర్దార్ వల్లబాయ్‌పటేల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - సూరత్.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టులు:** 19
- **విభాగాలు:** మెకానికల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/కెమికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/అప్లైడ్ ఫిజిక్స్/అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యూమానిటీస్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి దానికి ఇతర సర్టిఫికెట్ల నకళ్లను జత చేసి 'ద రిజిస్ట్రార్, సర్దార్ వల్లబాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్-395007, గుజరాత్'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** http://www.svnit.ac.in/

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో 125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- మొత్తం పోస్టుల సంఖ్య: 125
- **అర్హత:** పీజీ, పీహెచ్‌డీపాటు నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ప్రింటవుట్ తీసుకుని ఇతర ధ్రువపత్రాలు జత చేసి 'రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి-517502' కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** ఫిబ్రవరి 2, 2018
- **వెబ్‌సైట్:** https://www.svuniversity.edu.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్.. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గెస్ట్ ఫ్యాకల్టీ - 07

- **అర్హత:** ఎంబీఏ/పీహెచ్‌డీతోపాటు సంబంధిత రంగంలో పదేళ్ల అనుభవం ఉండాలి. ■ **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** పూర్తి వివరాలతో కూడిన సీవీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, డాక్టర్ సీఆర్ రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ పోస్ట్, హైదరాబాద్-500046'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 15, 2018
- **వెబ్‌సైట్:** https://www.uohyd.ac.in/

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- **విభాగాలు:** ఆంధ్ర భారతి (తెలుగు) - 3, కామర్స్ -2, ఎకనామిక్స్ -7, ఇంగ్లిష్ -కంపేరిటివ్ లిటరేచర్-4, హిస్టరీ-2, లా-2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్-2, మేనేజ్‌మెంట్-1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ -5, సోషియాలజీ -4, బయోకెమిస్ట్రీ - 2, బోటనీ- 3, కెమిస్ట్రీ-2, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ యూఎస్ఐసీ - 5, మ్యాథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ -4, ఫార్మసీ - 1, ఫిజిక్స్-1, పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 5, స్టాటిస్టిక్స్-3, జువాలజీ-3, సివిల్ ఇంజనీరింగ్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్-1, మెకానికల్ ఇంజనీరింగ్-1
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టులో పీజీతోపాటు పీహెచ్‌డీ నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు, హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'ద రిజిస్ట్రార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం-515003'కు పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** జనవరి 26, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేది:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.skuniversity.ac.in



జిల్లా పంచాయతీ అధికారిపై గ్రామస్థుల అసహనం



ప్యాలకుర్తిలో చికిత్సలు నిర్వహిస్తున్న వైధ్యాధికారిణి ప్రతిభ

దేవనకొండ, జనవరి 06, మనం న్యూస్ : ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలోకి ప్రతి శాఖకు చెందిన అధికారులు వెళ్ళి పరిష్కరించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమంలో బాగంగా శనివారం మండల ఫరిదిలోని తెర్నేకల్ గ్రామంలో స్థానిక సర్పంచ్ రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి పార్వతమ్మ పాల్గొనడం జరిగింది.అయితే గ్రామానికి చెందిన కొందరు తమ సమస్యలను తెలుపుదామని జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన లబ్దిదారులను తరువాత రావాలంటూ సూచించడంతో గ్రాస్తులు అసహనానికి గురయ్యారు.అంతే కాకుండా తమ సమస్యలు వినకుండా కార్యక్రమం మొదలు పెట్టినప్పటి నుండి కేవలం ఆమె మాటలతోనే సమయాన్ని వృధా చేస్తుందని ఇలాంటి సమయంలో కూడ మా సమస్యలు చెప్పుకోవాలా వద్దా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ డిపిఒతో వాగ్వివాదానికి దిగారు.ఇందుకు ఆమె సమాధానమిస్తూ నేను ప్రభుత్వ పథకాల గురించి చెబుతున్నానని మీకు పనికి వచ్చే పథకాలు న్నాయని సమాదానమిచ్చారు.అనంతరం స్థానిక యంపియుపి పాఠశాలనందు విధ్యార్థులకు తరగతులు జరుగుతుండగానే మధ్యాహ్నా భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందుకు జిల్లా పంచాయతీ అధికారితో పాటు ఆయా శాఖ మండల అధికారులు కూడ ఏ మాత్రం సంకోచికుండా విధ్యార్థుల ముందే ఆరగించడం గమనార్హం.

గర్భవతులు పౌష్ఠికమైన ఆహారాన్ని తీసుకోవాలి:డాక్టర్ ప్రతిభ

జన్మభూమి కార్యక్రమంలో బాగంగా శనివారం మండల ఫరిదిలోని ప్యాలకుర్తి గ్రామంలో స్థానిక సర్పంచ్ సుధారాణి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వైధ్యాధికారిణి ప్రతిభ ఆధ్వర్యంలో ఆరోగ్యవైధ్య శిభిరం నిర్వహించారు.వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు చికిత్స నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మూడు నెలల నుండి పాలు గుడ్డుతో పాటు మంచి పౌష్ఠికాహారం తీసుకోవాల న్నారు.అప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారన్నారు.ప్రతి నె గ్రామంలోని ఎయన్‌యమ్‌లను కలిసి తమ ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



డిపిఒతో వాగ్వివాదానికి దిగిన గ్రామస్తులు ,

అవకతవకలకు పాల్పడితే చర్యలుః గుడిసె కిష్టమ్మ



చంద్రన్న కానుక సరకుల నాణ్యతను పరిశీలిస్తున్న దృశ్యం

గూడూరు, జనవరి 06, మనం న్యూస్ః నిరుపేదల కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పంపిణీలో అవకతవకలకు పాల్పడితే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని వారు స్టేట్ ఫుడ్ కమీషన్ మెంబర్ గుడిసే కిష్టమ్మ డీలర్లను హెచ్చరించారు. పట్టణంలోని బీసీ కాలనిలో గల ఆర్థిదేవికి చెందిన 11వ రేషన్ దుఖానాన్ని గుడిసే కిష్టమ్మ అకశ్మీక తనిఖీ చేపట్టి చంద్రన్న కానుకలకు సంబంధించిన సరకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఆహార భద్రత విషయంలో చౌకదు ఖాన దారులు సమయ పాలన పాటించి లబ్దిదారులకు క్రమ పద్దతిలో సరకులు అందించాలని వారు కోరారు. ప్రతి నెల 1 తారీను నుండి 15 వ తేది వరకు రోజు ఉదయం 8 నుండి 2 వరకు, సాయంత్రం 4 నుండి 8 వరకు చౌక దుఖానాలను తెరుకొని రేషన్ వస్తువులను అందజేయాలని వారు డీలర్లకు సూచించారు. త్వరలో రేషన్ దుకానాల ద్వారా జొన్నలు, కిరోసిన్ పొందే అవకాశాలు ఉన్నాయని వారు చెప్పారు. అనంతరం సివిల్ సప్లై గోదాంను పరిశీలించి రేషన్ షాప్‌లకు సరఫరా చేస్తున్న బియ్యం బస్తాలను గోదాంలో తూకం వేసి పంపాలని గోదాం ఇన్‌చార్జి రామును కోరారు. ఈ కార్యక్రయంలో ఆలూరు సివిల్ సప్లై డీటి రామంజినేయరెడ్డి, స్థానిక సీఎస్‌డీటీ నవీన్ కుమార్ డీలర్లు తధితరులు పాల్గొన్నారు.

లక్ష్యానికి దూరమవుతున్న జన్మభూమి మన ఊరు



చిప్పగిరి జనవరి 06, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గొప్ప సంకల్పంతొ సంక్షే మ పలాలు పేదల చెంతకే చేరాలని ప్రభుత్వం ప్రజలచె ంతకు నడవాలనె లక్ష్యంతో జన్మభూమి మన ఊరు కార్య క్రమాన్ని చేపట్టారు. మండల పరిధిలోని గుమ్మనురు మరి యు కాజీపురం గ్రామాలలొ సర్పంచి వలిచక్క మరియు కాజీపురం గ్రామ సర్పంచి మల్లమ్మ అద్యక్షతన జన్మభూమి మన ఊరు కార్యక్రమ ము నిర్వహించారు. కార్యక్రమములో ప్రజలు అనేక సమస్యలపై నిరసన తెలియజెసారు. ముఖ్యంగా త్రాగు నీరు సమస్య అతి తీవ్రస్థాయిలో ఉందని అదికారులను అనేక మంది మహిళలు నిలదీసారు. కాని అదికా రులు ప్రజాసమస్యలపై సరియైన రీతిలో స్పందించక పోవడంతో ప్రజలు కార్యక్రమము పట్ల అసంతృప్తి వ్యక్తం చేసారు. పేరుకు మాత్రం అన్నిశా ఖల అదికా రులు హాజరవుతన్నారని ఒకటి రెండు శాఖలు మినహ మిగ తా శాఖాది కారులు ప్రజలకు ఎమి చేస్తున్నారో ప్రజలకు అర్ధం కావడం లేదని పలువు రు గ్రామ ప్రజలు అబిప్రాయ పడ్డారు. కొంత మంది అదికారులు కేవలం కాలక్షేపానికి కార్యక్రమం అన్నట్టుగా వారి సేవలు బ్యానర్లపై మాత్రమే పరిమితం అవుతున్నాయని పలువురు గ్రామ ప్రజలు ఆరోపించారు. కార్యక్రమము జరిగిన ప్రతి గ్రామము లో వందల సంఖ్యలో వినతిలు ప్రభుత్వ అదికారులకు ప్రజలు ఇస్తూ మొరపెట్టుకుం టున్నారని వాటి పరిష్కారము ఎప్పడవుతుందొ ఆ దేవునికే తెలియాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటినుండి అయినా అదికారులు జన్మభూమి మన ఊరు కార్యక్రమంలో పలు శాఖల గురించి ప్రజలకు అవగాహన కలిపించాలని సంక్షేమ పలాలు ప్రతి పేద వాడికి అందించెందుకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రచ్చుమర్రి, సుంకేశ్వరి గ్రామాల్లో జన్మభూమి సభలు



సుంకేశ్వరి జన్మభూమి గ్రామసభలో గర్భవతులకు సీమంతం చేస్తున్న అంగన్‌వాడీలు

మంత్రాలయం ప్రతినిధి జనవరి06(మనంన్యూస్)ః మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి, సుంకేశ్వరి గ్రామాల్లో 5వ విడత జన్మభూమి కార్యక్రమా లు జరిగాయి. రచ్చుమర్రి గ్రామంలో ఎంపీడీఓ మధుసూధనరెడ్డి నేతృత్వంలో, సుంకేశ్వరి గ్రామంలో తహశీల్దారు పద్మనాభరావు ఆధ్వర్యంలో 5వ విడత జన్మ భూమిమాఊరు గ్రామసభలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో మండల పరిధిలోని అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, పంచాయతి కార్యద ర్శులు, వీఆ ర్వోలు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. కార్యక్రమా లలో ముఖ్య అతిధిగి నోడల్ అఫీసరు బాలునాయక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్య దర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. సుంకేశ్వరి గ్రామంలో అంగన్‌వా డీలు గర్భవతులకు సీమంతం నిర్వహించారు. రచ్చుమర్రిలో 403, సుంకేశ్వరిలో 134 దరఖాస్తులు కలిపి ప్రజల నుంచి 537 దరఖాస్తులు అధికారులకు అందాయి.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం



దాతలను సన్మానిస్తున్నా పాఠశాల ఉపాధ్యయుల బృందం

హొళగుంద,జనవరి 6(మనంన్యూస్)ః అక్షరాలతో అనంతాన్ని,ఓనామాలతో ఔన్నత్యాన్ని నేర్పిన గురువుల నీడలోజ్ఞాపకాలతో నెమరేసుకోనున్న పూర్వ విధ్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో నిర్వహిస్తున్నట్లు పూర్వ విధ్యర్థులు హౌన్నూర్ క్యాంఫ్ మిక్కిలినేని ప్రసాద్,దత్తాత్రేయ,దాదవలి శనివారంతెలిపారు.గుర్తుకోస్తున్నాయి..మన ఊరు..మన పాఠశాల..మన తరగతి..మన బల్ల.. అంటు పూర్వ విధ్యర్థులు పా ఠశాల ఓ సారీ చూసి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఆ పూర్వ విధ్యార్థులే కలిసి ఉన్నత పాఠశాలలో వేదికగా మార్చుకున్నారు.28 ఏళ్ల తరవాత విధ్యార్థులు కలిసి సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

పరికారాలు అందించిన దాతులకు సన్మానంః

ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నా విధ్యర్థులకు నోటుబుక్స్ పరికరాలు అం దించిన దాతలు మిక్కిలినేనిప్రసాద్,అలేక్య హౌటల్ విజయ్‌కుమార్‌ను పాఠశాల ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సన్మానించారు.వారికి శల్వులు కప్పి, పూల మాలలుఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఉపాధ్యా బృందం పాల్గొన్నారు.

నేడు 5కె రన్

కర్నూలు (కార్పొరేషన్), జనవరి 06, మనం న్యూస్ : జన్మభూయి మా ఊరు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో నేడు 6.30 గంటలకు 5 కే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ హరినాథ్ రెడ్డి తెలిపారు. సీ క్యాంపు సర్కిల్ నుండి రాజవిహార్, మౌర్యా ఇన్ జంక్షన్, 5 రోడ్ల కూడలి మీదుగా జిల్లా క్రీడల ప్రాంగణం వరకు ఈ 5కే రన్ ను నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరు, ముఖ్యంగా యువత పాల్గొని విజ యవంతం చేయాలన్నారు. ఉదయం 6.30 గంటలకు సీ క్యాంపు సర్కిల్ లో మొదలై 7.30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే సీ క్యాంపు సర్కిల్ నందు హ్యాపి సండే కార్యక్రమాన్ని నిర్వహించను న్నట్లు ఆయన తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రజల సంక్షేమం కోసమే జన్మభూమి





పగిడాల, డిసెంబర్ 06, మనం న్యూస్ : పగిడాల మండల పరిధిలోని కొత్తముచ్చుమర్రి గ్రామంలో శనివారం ఉదయం పది గంటలకు నోడల్ ఆఫీసర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమని నిర్వహించారు. ఈజన్మభూమి కార్యక్రమనికి మండల తహశీల్దార్ కుమారస్వామి.ఎంపీడీఓ విజయలక్ష్మి, గవర్నమెంట్ డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి,హోమియోపతి డాక్టర్ గౌసియాభాను, ఉపాధిహామీ ఏపీఓ జయంతి, వెలుగు ఏపియం ఆయ్యమ్మ,,ఐసీడీఎస్ సూపర్ వైజర్ వరలక్ష్మి, వెలుగు సీసీ మూజుబురు రహిమాన్,మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరెడ్డి, మండల విద్యాధికారి సుభాన్,సర్పంచ్ దాసు,పంచాయతీ రాజ్ ఇంజనీర్ వేంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్ జ్యోతిబాయ్, ఈవోఆర్డీ చంద్రశేఖర్, మండల రెవిన్యూ ఐన్స్పెక్టర్ కళావతి,పంచాయతీ సెక్రెటరీ సుధాకర్,పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మొదట నోడల్ ఆఫీసర్ వీరారెడ్డి మాట్లాడుతు మొదట కొత్తముచ్చుమర్రి గ్రామప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో అన్ని కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకొని పూర్తి మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చినందుకు సంతోషని వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామని పరిశుభ్రంగా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.వ్యవసాయ రంగానికి నూతన శోభతేవాలని,రైతుల ఆలోచన విధానం మారాలని తెలిపారు. వ్యవసాయపై గ్రామాలలో డ్భైశాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారని కానుక వ్యవసాయ కూలీలకు అన్నిరకాలైన పనులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు రైతుల సంక్షేమం కోసం సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ చేశామని చెప్పారు.యాభైశాతం సబ్సిడీపై పవర్ స్ప్రే లు పంపిణీ చేశామని తెలిపారు. అలాగే పంటలకు తెగుళ్ల సోకినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొనమని తెలిపారు. వ్యవసాయపై అందరి లాభం కలిగే విదంగా రసానిక ఎరువుల వాడకాన్ని నియంత్రిచి తగినంత మోతాదులో ఎరువులను వాడేవిదంగా రైతులకు అవగాహనా కల్పించామని తెలిపారు. రైతులు వాణిజ్య పంటలకంటే ఆహార పంటలైన వరి, జొన్నలు, రాగులు,కొఱ్ఱు, సజ్జలు, వీటిపై ద్రుష్టి పెట్టాలని చూచించారు. పశువైద్యాధికారి మాట్లాడుతు పశుగ్రాసా కొరతను నివారించేందుకు గ్రామ గ్రామన పశుగ్రాస కేంద్రాలు ఏర్పాట్కె ప్రభుత్వం ముప్పైవేల రూపాయలు ఇస్తుందని తెలిపారు.తహశీల్దార్ కుమారస్వామి మాట్లాడుతూ కొత్త ముచ్చుమర్రి గ్రామానికి నూటయేనభైయేనిమిది ఈపాస్ బుక్స్ ఇచ్చామని తెలిపారు. ఈ గ్రామానికి ఐదువేల మూడువందల అరవై మూడు ఎకరాల పంతొమిది సెంట్ల భూమి వుందని తెలిపారు,ఎనమిది వందల ముప్పై నాలుగుమంది పట్టాదారులు ఉన్నారని తెలిపారు. ఈ గ్రామనికి ఏడువందల తొంబ్బై రెండు రేషన్ కారడ్స్ వున్నాయని తెలిపారు. కొత్త బియ్యం కార్డులకీ ఇరభై తొమ్మిది అప్లై చేసుకోగా నలుగురికి కొత్తకారడ్స్ వచ్చాయని తెలిపారు. వెలుగు ఏపియం ఆయ్యమ్మ మాట్లాడుతు గ్రామములో యాభైరెండు పొదుపు గ్రూపులు ఉన్నాయని తెలిపారు. పొదుపు సంఘశీలో సభ్యులుగా ఉన్న వారి పిల్లలకు త్భొముడుమందికి స్కాలర్ షిప్స్ మంజూరైనాయని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జ్యోతిబాయ్ మాట్లాడుతు ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటికి అందించామని తెలిపారు. స్వచ్ఛభారత్ క్రింద అందరికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి కృషిచేసి మలవిసర్జన రహిత గ్రామంగా చేశామని చెప్పారు.ఉపాధిహామీ ఏపీఓ మాట్లాడుతు 2018 అందరికి ఉపాధిహామీ కింద పని కల్పిస్తామని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్ వైజార్ వరలక్ష్మి మాట్లాడుతు గర్భిణిలకు శ్రీమంతాలు, బాలింతలకు అన్నప్రసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృషీద్బి,తులసి, హైమావతి, శ్యామల, సుజాతమ్మ పాల్గోన్నారు.

ప్రజా సమస్యలను తెలుసుకునే సీఎం



సమావేశంలో మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ఆస్పరి,జనవరి, 06, మనంన్యూస్: చంద్రన్న భీమా పథకంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఒక్క పేదవాడికి అండగా ఉంటారని టిడిపి జిల్లా అద్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఆస్పరి మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో నిర్వహించిన స్పెషల్ అధికారి చెంగలరాయుడు ఆద్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాలివాహన సంఘం చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడు, జడ్పీటిసి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, ఎస్సీసెల్ మెంబర్ ఆకెపోగు ప్రభాకర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు చంద్రన్న భీమాతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి కుటుంబానికి అండగా నిలిచారని గతంలో ఇంటి పెద్ద ఏదైనా ఉపద్రవం జరిగి మరణిస్తే వారికి కేవలం 30వేలు మాత్రమే ఇచ్చేవారని వారి కుటంబం రోడ్డున పడాల్సి వచ్చేదని కాని తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన పిదప కుటుంబంలో ఎవరు మరణించినా ప్రమాద భీమా అయితే 5 లక్షలు 58 ఏళ్ల లోపు మరణిస్తే 2 లక్షలు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేశారని అన్నారు. అలాగే ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేశామని 1.5 లక్షలు ఇంటికి మంజూరు చేశామని అన్నారు. నూతన సంవత్సరంలో 4.5లక్షల పెన్సన్‌లు, 2 లక్షలుకు పైగా రేషన కార్డులు మంజూరు చేశామని రాష్ట్రంలో ప్రతి పేదవాడి కష్టాన్ని తెలుసుకోవడానికి జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించి అధికారులను ఆయా గ్రామాలకు పంపి సమస్యలను ప్రబుత్వానికి పంపేటట్లు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని అన్నారు. అనంతరం తుగ్గలినాగేంద్ర, వీరభద్రగౌడులు మాట్లాడుతూ వైఎస జగన్ ఎన్ని కుతంత్రాలు పన్నినా ముఖ్యమంత్రి కాలేరని రుణామాఫి సాధ్యం కాదని నేడు మాఫి చేస్తానని చెబుతున్నారని లేనిపోని వరాలు కురిసిస్తున్నారని జగన్‌నుప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. అనంతరం చంద్రన్న భీమా కింద మరణించిన రంగ న్న భార్య అద్దాల కృష్ణవేణికి చంద్రన్న భీమా చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సలీంభాష, వ్యవసాయ అధికారి మునెమ్మ, డి.టి. శ్రీనివాసులు, ఎంఈఓ లక్ష్మన్నరావు, కారుమంచి సర్పంచ్ యంకమ్మ గ్రామస్తులు ఆత్మానంద, రంగస్వామి, సోమప్ప తదితరులు పాల్గొన్నారు.



అధికారులు, నాయకులు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ఏడాదిగా నిరుపయోగంగా వున్న లేత్ మిషన్

నందికొట్కూరు 06 మనంన్యూస్ నందికొట్కూరు సిరికల్చరు ఎంఈటి కొర్చులో లేత్ మిషన్ యేడాదిగా నిరుపయోగంగా వుండడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నరు.ఈకొర్సులో 58మంది విద్యార్థులు వున్నరు. కంపెనివారు మిషన్ పంపించారు కాని దాని పని చేసేవిదానం చూపించక పోవడంవల్ల లక్షల రుపాయల మిషను మూలపడింది. విద్యార్థులు ఈకొర్చుపట్ల ఆసక్తి చూపిస్తున్నరు.అదికారులు చర్యలు తీసుకొని అబివృద్ధి చేయలని పలువురు కొరుతున్నరు.

21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



జిల్లా మహాసభల వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న సిపియం నాయకులు

సి.బెళగల్ ,జనవరి 06 (మనం న్యూస్) : మండల కేంద్రంలో సిపియం పార్టీ నాయకులు సిపియం పార్టీ 21వ జిల్లా మహాసభలు ఈ నెల 10,11,12 జరుగును కావున ఈ మహసభలను జయప్రదం చేయాలని కోడుమూరు నియోజకవర్గం డివిజన్ కార్యధర్శి జె.మోహన్ మండల ప్రజలకు మరియు మండల సిపియం పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. మరియు సిపియం పార్టీ జిల్లా మహాసభలను తెలుపు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సిపియం పార్టీ జిల్లా మహాసభలు ఆలూరు లో జరుగునని ఆయన తెలిపారు. ఈ సభలలో జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యలపై ,పెండింగ్‌లో ఉన్న ఎత్తిపోతల పథకాలపై ,సాగు ,త్రాగు నీటి ప్రాజెక్టులపై ,జిల్లాలో రైతాంగం ఎదుర్కోంటున్న సమస్యలపై , ఈ మహాసభలలో చర్చించి తీర్మాణాలు చేస్తామని ,వాటి పరిస్కారం కొరకు భవిష్యత్ ఉద్యమాల కార్యక్రమాలు రూపొందించుకుంటామని ఆయన అన్నారు. కావున 10వ తేదీన భహిరంగ సభ ఉంటుందని అన్నారు. మరియు 11,12 వతేదీల లో ప్రతినిధుల సభ ఉంటుందని ఆయన అన్నారు.కావున ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ కార్యధర్శి యస్. ఇబ్రహిం , హమాలీలు టి.జైలు, యస్ .మాబు, కే.ఉషేన్ , సిపియం నాయకులు యస్.ఇబ్రహిం (యస్‌యఫ్ఐ), తదితరులు పాల్గోన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



యుటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్ఇఓ

కొత్తపల్లె, జనవరి 06 (మనం న్యూస్) : మండల కేంద్రమైన కొత్తపల్లిలోని ఎమ్ఆర్‌సి కార్యాలయం నందు శనివారం మండల శాఖ ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్, డైరీని మండల విద్యాశాఖాధికారి శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల స్పందించడంలో యుటిఎఫ్ తగిన పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు అందరూ బాగా కృషి చేసి మండల విద్యాభివృద్ధికి తోడ్పడవలెనని తెలియజేశారు. యుటిఎఫ్ నాయకులు ఎస్. బాలాజి రావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు పిఆర్‌సి 2015 బకాయిలు చెల్లించాలని, సిపియస్ విధానాన్ని రద్దు చేయాలని, డిఎస్సీని ఎపిపిఎస్‌సికి అప్పగించవద్దని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఉపాధ్యాయుల సమస్యల సాధనకు ఎల్లప్పుడు యుటిఎఫ్ క్రియాశీల పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పి.వి.రమణ, జె.సోమ శేఖర్, కె.లోకేంద్ర నాథ్, ఎస్‌యండి. ఇషాక్ బాష, ఎస్.మల్లికార్జున శర్మ, ఎ.సుబ్బారెడ్డి, డి.నాగరాజు నాయక్, తదితరులు పాల్గోన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

అధికారులపై మండిపడ్డ

మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు




రైతుల సమస్యలు తెలుసుకుంటున్న మీనాక్షినాయుడు, సమావేశంలో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు,

ఆదోనిరూరల్, జనవరి6 (మనం న్యూస్): ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజి ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అధికారులకు ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని పెద్ద తుంబళం గ్రామంలో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పింఛన్లు, రుణమాఫీ, ఎన్టీఆర్ గృహనిర్మాణాలు మంజూరు, బ్యాంకు రుణాలు లాంటి సమస్యల ను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారుల పై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు తెలిపి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించా లని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ఇందులో భాగంగానే అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేదుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా కాని, అర్జీల రూపంలో అధికారులకు తెలపాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేపెట్టిన చంద్రబీమా పథకం అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాధారణ మరణానికి రూ.2లక్షలు, ప్రమాదంలో మరణించిన వారికి రూ.5లక్షలు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. అలాగే పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, డ్వాక్రా రుణాలు, రైతు రుణమాఫీ వంటివి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనం ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్త పింఛన్లు, కొత్త రేషన్‌కార్డులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణి చేశారు. ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత లోటు బడ్జెట్‌లోను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. రైతుల రుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణమాఫీతో పాటు అనేక సంక్షేమ పథకాలను టిడిపి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణియానమ్మ, సిడిపివో శాంతిదుర్గ, ఎంపిపి పద్మావతి, సర్పంచ్ లక్ష్మి, వైస్ ఎంపిపి రాజేశ్వరి, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, మార్కెట్‌యార్డు మాజి చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, దేవేంద్రప్ప, రామస్వామి, మురళి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

420 నాయకులను ప్రజలు నమ్మరు: సోమిశెట్టి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సోమిశెట్టి



వృద్ధురాలికి రేషన్‌కార్డును పంపిణీ చేస్తున్న దృశ్యం

పెద్దకడబూరు,జనవరి06(మనంన్యూస్): ప్రజాసంకల్పయాత్ర అంటూ రాష్ట్రంలో పాద యాత్ర చేస్తున్నా 420 నాయకులను ప్రజలు నమ్మరని జిల్లా టీడీపీ అధ్యక్షుడు,కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు విమర్శించారు.శనివారం మండలపరిధిలోని కంబళదిన్నె గ్రామంలో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్న అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న చంద్రబాబును విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా నదుల అనుసంధానంతో రాష్ట్రాన్ని సస్యశ్యామం చేస్తున్న ముఖ్యమంత్రి చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎవరో కూడా ప్రజలకు తెలియదన్నారు.వైసీపీ నాయకుల కు ఎన్నికల్లో గెలవడమే కాని ప్రజల సమస్యలు పట్టవన్నారు.ప్రజల అండదండలు టీడీపీకే ఉంద న్నారు. మంత్రాలయం నియోజకవర్గ ఇంఛార్జి తిక్కారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమపథకాలను అందేలా చేస్తానన్నారు. అందుకు ప్రతి గ్రామ నా యకుడు నిస్వార్థంతో సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గ్రామానికి రక్షిత మంచినీరు అం దించి ఆదుకోవాలని గ్రామస్తులు వారికి విన్నవిం చారు. గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం కారణం గా మంచినీటి పథకాలు నిరుపయోగంగా మారు తున్నాయని వారు వాపోయారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్నబీమా, సంక్రాంతి కానుక లను, విద్యార్థులకు బహుమతులను అందజేశా రు. అలాగే గర్భవతులకు సీమంతాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి రమాకాంతరెడ్డి, కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, ఎంపీడీఓ వరప్రసాద్‌రావు, ఆర్ఐ ఆదాము, ఏపీఎం పుష్పావతి, ఏఈ గోవిందు,గ్రామ టీడీపీ నాయకులు గోవిందు, భీమరాయుడు,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రధానరోడ్డుపై విచ్చలవిడిగా గోవులు

ఆకలితో కాగితాలు, ప్లాస్టిక్ కవర్లతో నెమరు



తీరని ఆకలితో సేదతీరుతున్న గోవులు

మంత్రాలయం ప్రతినిధి జనవరి06(మనంన్యూస్): మంత్రాలయంలో ప్రతీదీ విశేషమే. శ్రీమఠంలో అధికా రుల నిర్ణయాలు, పోలీసులు అమలు చేస్తున్న లా అండ్ ఆర్డరు విధానాలు, వ్యాపార స్తుల కార్యకలాపాలు, వసతి గృహాల నిర్వాహకుల పోకడ లు ఆటోవాలాల ఆగడాలు, దోపిడీదొంగల స్వైర విహారాలు, అక్రమ ఇసుక రవాణా మాఫియా పైరవీలు అబ్బో చెప్పుకుంటూ పోతే చాంతాడే అవుతుందీ భాగోతం. ఇందరు అన్ని చేస్తున్నా పట్టించుకొనే నాథుడు కరువైనాడని భావిం చిన గోమాతలు సైతం ఆకలి కడుపులతో రోడ్డెక్కి దుకాణాల ముందు కాగితా లను, సెల్ల ముందు ప్లాస్టిక్ కవర్లను, ఆకులల ములను తింటూ అనారోగ్యా నికి గురై రేయింబవళ్లు రోడ్లపై దయనీయంగా సేదతీరుతున్నా వాటి యజమానులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగా మంత్రాలయం సర్కిల్లో తరచూ గోవుల వల్ల యాత్రీకులు ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడప్పుడు ట్రాఫిక్ కూడా జామ్ అవుతోందిమరి.

జన్మభూమిని అడ్డుకున్న పాండవగల్ గ్రామస్థులు

-సమస్యలను పరిష్కరించేంత వరకు గ్రామంలో అడుగుపెట్టనివ్వం

-మీనాక్షినాయుడు హామీతో శాంతించిన ప్రజలు



ఆదోనిరూరల్, జనవరి6 (మనం న్యూస్): సమస్యలను పరిష్కరించిన తరువాతే జన్మభూ మి కార్యక్రమాన్ని చేపట్టాలని నిరసిస్తూ పాండవగల్ గ్రామస్తులు, రైతులు ఆందోళన చేపట్టారు. శనివారం పాండవగల్ గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించేందుకు తహశీల్దార్ శ్రీనాథ్ బృందం రాగా, గ్రామ ముఖద్వారం వద్దే బైఠాయించి అధికారులను అడ్డుకు న్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపిన తరువాతే గ్రామంలోకి ప్రవేశించాలని నిరసన తెలుపుతూఅధికారులను వాహ నాలకు అడ్డంగా కూర్చున్నారు. ఈ విషయం తెలుకున్న మాజి ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అక్కడికి చేరుకొని వారి సమస్యలను తెలుసుకున్నారు. అధి కారులతో మాట్లాడి మాజి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవచూపి గృహనిర్మాణాలు పూర్తయిన వారికి బిల్లులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతు రుణమాఫీ గత 2 రోజులుగా చర్చిస్తున్నామని తప్పకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని ఏవో పాపిరెడ్డికి తెలిపారు. అనంత రం అధికారులు జన్మభూమి కార్యక్రమం నిర్వహించి వారి అర్జీలను స్వీకరించారు.

సిపియం జిల్లా మాహసభలను జయప్రదం చేయండి



తుగ్గలి, జనవరి6 (మనం న్యూస్): ఈనెల 10నుంచి 12వతేది వరకు అలూరులో నిర్వహించనున్న భారత కమ్యూనిష్టుపార్టీ (సిపియం) జిల్లా మాహసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ నాయకులు శ్రీరాములు కోరారు. ఆపార్టీ నాయకులు కొండారెడ్డి, రంగరాజుతో కలసి జిల్లా మాహసభల వాల్ పోస్టర్లను తుగ్గలిలో విడుదల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా మహాసభలకు రాష్ట్ర, జిల్లా పార్టీ నేతలు హజరవుతారని తద్వారా పార్టీ నాయకులు, కార్య కర్తలు, విద్యార్థి సంఘాలు అధిక సంఖ్యలో తరలివచ్చి మహా సభలను విజయవంతం చేయాలన్నారు.

పాఠశాలల్లో విద్యా వికాసాన్ని మరింత పెంపొందించుకోవాలి



తుగ్గలి, జనవరి6 (మనం న్యూస్): పాఠశాలల్లో విద్యా వికాశాన్ని మరింత పెంపొందించుకోవలసి బాధ్య త మనందరిపై ఉందని తుగ్గలి, జొన్నగిరి, పగిడిరా యి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రదానోపాద్యాయులు నరసింహారెడ్డి, రమేష్, షరీఫ్ అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యా వికాసం అనే కార్యక్రమంపై ఆయా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడిఈడు పిల్ల లంత బడిలో ఉండేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభు త్వ పాఠశాలలకు ధీటుగా ప్రవేట్ పాఠశాలల్లో విద్యాను అందించేందుకు ఉపాద్యాయులు కృషి చేయాలన్నారు. అలాగే విద్యార్దులకు అర్ధమయ్యే రీతిలో ఉపాద్యాయులు పాఠాలు బోధించాలన్నారు. ప్రతి విద్యార్ది స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు ఈకార్యక్రమములో ఆయా గ్రామాల విఆర్‌ఓలు నాగేంద్ర, రామాంజినాయక్, జయరామిరెడ్డి మరియు ఉపాద్యాయులు జాకీర్ హుసేన్, ప్రసాద్‌బాబు, లోక్‌నాథ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో దేశం నాయకుడి వీరంగం

నిలదీసిన గ్రామస్తుడిపై ముష్టిఘుతాలు



ఎద్దుల ఈరన్నపై దాడి చేస్తున్న టీడీపీ గ్రామ అధ్యక్షుడు



గ్రామస్తులతో వాగ్వివాదం చేస్తున్న దృశ్యం

పెద్దకడబూరు, జనవరి06 (మనంన్యూస్): మండలపరిధిలోని జాలవాడి గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆ గ్రామ టీడీపీ అధ్యక్షుడు ముక్కన్న వీరంగం సృష్టించా డు. జన్మభూమి అంటేనే ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు కాని గ్రామపెత్తనం నాదే అన్నట్లు ప్రజాసమస్యలపై అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులతో అన్ని తానై వాగ్వివాదంకు దిగాడు.పైగా ఎద్దుల ఈరన్న అనే వ్యక్తి బేస్‌మట్టం వరకు ఇంటినిర్మాణం చేపట్టిన అధికారుల ఇళ్ల మంజూరు చేయడం లేదని వినతిపత్రం ఇవ్వడానికి వస్తే ఆయనపై ఏకంగా దాడి చేసి తన ప్రతాపంను చూపించారు. దీంతో కొద్ది ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసుల రంగప్రవేశంతో గొడవ సద్దుమనిగింది. ఇలాంటి గ్రామనాయ కుడి చేతలతో పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, అలాంటి నాయకుడికే పార్టీ పెత్తనం కడుతున్నారని కార్యకర్తలు వాపోయారు.

(Dwaraka) https://t.me/telugudailynews

ఇస్కాలకు ఎత్తిపోతల పథకం మంజూరయ్యేనా..?

భూగర్భ జలాలు లేక ఎండిపోతున్న బావులు
ప్రశ్నార్థకంగా మారిన 40వేల ఎకరాల సాగు

పాములపాడు, జనవరి 06, మనం న్యూస్ః నీటిని ఎత్తిపోసి బీడు భూములకు సాగునీరు అందించడమే ఎత్తిపోతుల పథకం మఖ్య ఉద్దేశం. బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకూ ఆంధ్రప్రదేశ్ చిన్న నీటి పారుదల ఆభివృద్ధి సంస్థ ఎత్తిపోతుల పథకాలను మంజూరు చేస్తోంది.అయితే కొన్నేళ్ల నుంచి మండలంలోని ఇస్కాల ఎత్తిపోతుల పథకాలను మంజూరు కోసం ఆ గ్రామ రైతాంగం ఎదురుచూస్తోంది. ఎత్తిపోతుల పథకం మంజూరయ్యేనా... అని రైతన్నలో ఆందోళన నెలకొంది. పాములపాడు మండలం నందు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మించడం వల్ల గతంలో ఉన్నటువంటి పాములపాడులోని అనేక గ్రామాలు, వేల ఎకరాలు నీటి ఆయకట్టులో ఉన్నటువంటి భూములతో సహా పూర్తిగా మునిగిపోవడం జరిగింది. తరువాత ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, భానకచెర్ల రెగ్యులేటర్లల నిర్మాణం జరపడం వల్ల పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి బానకచెర్ల రెగ్యులేటర్ వరకు శ్రీశైలం కుడిగట్టు కాలువ 100అడుగుల లోతులో మూడు సార్లు వెడల్పు తీయడం వలన పాములపాడు మండలంలో ఉండే భూగర్భ జలాలు తెలుగుగంగ కాలువలోకి పోయి బావులు అన్నియు ఎండిపోయి వ్యవసాయానికి నీరు లేక త్రాగడానికి నీరు లేక ఉన్న సందర్భంలో 30సంవత్సరాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెట్ట ప్రాంతంలో ఎస్ఆర్ఎంసి నుంచి శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం నిర్మించి 40వేల ఎకరాలకు సాగునీరు అందించవలెనని పోరాటాలు నిర్వహించడం జరిగింది. మండల పరిధిలోని గ్రామాల్లో లింగాల 4500ఎకరాలు, చెలిమిల్ల 4500ఎకరాలు, ఇస్కాల 2500ఎకరాలు, క్రిష్ణారావు పేట, రుద్రవరం,జూటూరు, మిట్టకందాల గ్రామాలకు సంబంధించి మెట్ట భూమి దాదాపు 18000ఎకరాలకు నీరు అందించాలనే డిమాండ్‌తో సిపిఎం ఉద్యమం కొనసాగించింది. అప్పటి ముఖ్యమంత్రులు ఎన్‌టి రామారావు, భాస్కర్ రెడ్డి మరియు చంద్రబాబు నాయుడును అనేక సందర్భాలలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.


మాట్లాడుతున్న సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు

తరువాత ఈ పోరాటాల ఫలితం డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్వే జరిగిన లింగాల, చెలిమిల్ల, ఇస్కాల గ్రామాలకు గాను లింగాల, చెలిమిల్ల గ్రామాలకు మాత్రమే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ఇచ్చి ఇస్కాలనువదలిపెట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇస్కాల గ్రామ రైతాంగం దృష్ట్యా ఇస్కాల ఎత్తిపోతల పథకాన్ని మంజూరూ చేయాలని వారు కోరుకుంటున్నారు.

ఇస్కాల లిఫ్టు ఇరిగేషన్‌కు అనుమతి మంజూరూ చేయాలి

సీఎం చంద్రబాబు నాయుడు సిద్ధాపురం లిఫ్టు ఇరిగేషన్ ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా ఇస్కాల లిఫ్టు ఇరిగేషన్‌కు అనుమతి మంజూరూ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నాము. – సిపిఎం రామేశ్వర రావు

వర్షధారం, బోరు బావులపైనే రైతులు ఆధారపడ్డారు

ఇస్కాల గ్రామంలో కూరగాయాల సాగును విస్తారంగా చేపట్టుతారు. టమోటా, బెండ, ఉల్లి, మట్టికాయ, వంకాయాలతో పాటు తోటలు, ఇతర పంటలు వేస్తారు.ఎత్తిపోతల పథకం వస్తే పుష్కలంగా రెండు లేక మూడు పంటలను పండించవచ్చును. – రైతు, వెంకటేశ్వర రావు

ఆలయ నిర్మాణానికి తిక్కారెడ్డి రూ.లక్ష విరాళం

కౌతాళం, జనవరి6 (మనం న్యూస్): మండల పరిధిలోని సుళేకేరి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బనశంకరీదేవి ఆలయ నిర్మాణానికి మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని శని వారం రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, మా జి ఉరుకుంద ఈరన్న చైర్మన్ చెన్నబసప్ప, మండ ల టిడిపి నాయకుడు సుధీర్‌రెడ్డిలు, ఆలయ కమిటి నిర్వాహకులు గ్రామపెద్దలకు అందజేశారు. ఈ సంద ర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మంత్రాల యం నియోజవకవర్గంలో ఆలయాల అభివృద్ధికి తిక్కారెడ్డి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తార న్నారు. ప్రతిఒక్కరు సోదర భావంతో శాంతియుతం గా ఉత్సవాలను జరుపుకో వాలన్నారు. కార్యక్ర మంలో సింగిల్‌విండో ఉపా ద్యక్షుడు వెంకటపిరాజు, సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపిటి సి దేవిరెడ్డి, గ్రామ పెద్దలు ఈరన్న, బుడదొడ్డప్ప, వెంకోబ, టిడిపి నాయకులు రామలింగ, నీలకం ఠారెడ్డి, శ్రీధర్, గుండప్పలు పాల్గొన్నారు. అనంతరం టిడిపి నాయకులను గ్రామ నాయకులు శాలువా పూలమాలలతో సత్కరించారు.


విరాళం అందిస్తున్న టిడిపి నాయకులు

కరువు రహిత రాష్ట్రమే చంద్రబాబు ధ్యేయం

కౌతాళం, జనవరి6 (మనం న్యూస్): నవ్యాంధ్రప్రదేశ్‌ను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎరిగేరి, తొవి గ్రామాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్థులను ఉద్దేశించి తిక్కారెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినా మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికే ఎల్లవేళలా పాటుపడుతున్నామన్నారు. ఇక్కడి నుండి రెండు సార్లు బాలనాగిరెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినా ప్రజల సమస్యలను మాత్రం తీర్చలేదన్నారు. రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌లోను ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవే ర్చిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. కేవలం ముఖ్యమంత్రి కుర్చీ కోసమే వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల ఆశీస్సులతో మరో 20 ఏండ్లు తెలుగుదేశం పార్టీనే అధికారంలో ఉంటుందన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం చంద్రబాబుతో మాట్లాడుతున్నామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు వంద కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. కౌతాళం మండలంలో అత్యదికంగా నిధులను ఎరిగేరి గ్రామానికి కేటాయించామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.80లక్షలతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేయగా రూ.15లక్షలతో ఆరోగ్య ఉపకేంద్రాన్ని, రూ.21లక్షలతో 3 అంగన్‌వాడి కేంద్రాలను మంజూరు చేశామన్నారు. దాదాపు 40 లక్షలను నీరు-చెట్టు కింద వ్యయం చేసి వంకలలో పూడికతీత పనులను చేపట్టామన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పించన్లను రేషన్‌కార్డులను ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు సైతం ఎవరు అభివృద్ధి చేస్తున్నారో గమనించాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి ఏనాడూ గ్రామాలలో తిరిగి ప్రజల సమస్యలు వినలేదన్నారు. తాను ఓడినా పలుమార్లు గ్రామాలలో పర్యటిస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. 2019 ఎన్నికల్లో తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రాలయం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం లబ్దిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, ఉరుకుంద ఈరన్న మాజి చైర్మెన్ చెన్నబసప్ప, ఎంపిపి లక్ష్మి, తెలుగుయువత జిల్లా కార్యదర్శి సురేష్‌నాయుడు, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడివో బంగారమ్మ, ఈవోఆర్‌డి సూర్య నారాయణ, సింగిల్‌విండో ఉపాద్యక్షుడు వెంకట పతిరాజు, మండల టిడిపి నాయకుడు సుధీర్‌రెడ్డి, ఎస్సై సుబ్రమణ్యంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చంద్రశేఖర్, నర్సన్న, మండల టిడిపి నాయకులు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి, చంద్రన్న కానుకలను పంపిణి చేస్తున్న తిక్కారెడ్డి

నాయకుల సేవలో అధికారులు-మండుటెండలో ప్రజలు


ఎండలో కూర్చున్న మహిళలు

పెద్దకడబూరు,జనవరి06 (మనంన్యూస్)ః జన్మభూమి వేదిక వద్ద అధికారులు నాయకుల సేవకే పరిమిత కావడంతో కార్యక్రమానికి వచ్చిన ప్రజలను పట్టించుకునేవారే లేరు.వారికి సరైన ఏర్పాట్లను చేయడంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. శనివారం మండలపరిధిలోని కంబళదిన్నె గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళ,వృద్దులు,వికలాంగులు వచ్చారు.అయితే అధికారులు వారికి సరిపడా ఏర్పాట్లను చేయకపోవడంతో సగం మంది మండుటెండలో కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నాం 2 గంటల వరకు ఎండలోనే కూర్చున్నారు.జన్మభూమి కార్యక్రమం కోసం ప్రభుత్వం లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్న కనీసం వారికి నీడ కల్పించాలన్న ఆలోచన అక్కడి అధికారులకు లేకపోవడం గమనార్హం.

ఎరిగేరిలో క్రికెట్ టోర్నమెంట్

కౌతాళం, జనవరి6 (మనం న్యూస్): మండల పరిధిలోని ఎరి గేరి గ్రామంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మండ ల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వీరేశ్, అంజి, గోవిందు, నాగరాజులు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఉలిగయ్య, మాజి ఉరుకుంద ఈరన్న చైర్మన్ చెన్నబసప్ప, కౌతాళం సింగిల్‌విండో ఉపాద్యక్షులు వెంకటపతిరాజుల సహకారంతో ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. మొదటి బహుమతిగా రూ.20,016, రెండవ బహుమతిగా రూ.10,016లను పంపిణి చేస్తామన్నారు. రూ.700 ఎంట్రీ ఫీజ్‌గా చెల్లించి అర్హులైన జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9666560205, 9666474899 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

నవ్యాంధ్ర సాధనే జన్మభూమి లక్ష్యం



తుగ్గలి, జనవరి6 (మనం న్యూస్): నవ్యాంధ్ర సాధనే జన్మభూమి మాఊరు లక్ష్యమని నోడల్ అధికారి చెన్నయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి తెలిపారు. శనివారము మండల పరిధిలోని పగిడిరాయి, కడమకుంట్ల గ్రామాలలో ఆ గ్రామాల సర్పంచులు మొట్టి రామలక్ష్మి, ఊటగంటి సునిత అధ్యక్షతన 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం గ్రామసభలను ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న మౌళిక సమస్యలతో పాటు ప్రజా సమస్యల పరిస్కారం కోసం గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్లు, రేషన్‌కార్డులు, ఫించన్లు అందజేయడం జరుగుతుందన్నారు. అంధ్రప్రదేశ్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ వెంకటలక్ష్మి, యంఇఓ రామా వెంకటేశ్వర్లు, ఏఎస్ కళాశాల కరస్పాండెంట్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గుర్రాల వెంకటరెడ్డి, జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ తిమ్మప్ప, కావలి శ్రీనివాసులు, జనార్దన్, ఏపిఓ మాధవశంకర్, ఏఓ క్రిష్ణకిశోర్‌రెడ్డి, ఆర్ఐ మాధవ, సిహెచ్ఓ ఇస్మాన్‌బాషా, గుండుమయ్య, శివరాముడు, రంగయ్య, కిరణ్ మరియు వివిధ శాఖల అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

సీఎం లష్కర్ పని తప్ప చేసింది ఏమి లేదు

- సమస్యల పరిష్కారానికి మరో ఐదేళ్లు కావాలా
- ముఖ్యమంత్రి పర్యటనల ఖర్చుతో ప్రాజెక్టులు పూర్తయ్యేవి
- కొత్త ప్రాజెక్టుల ఊసే లేదు
- చంద్రబాబు అనుభవమంతా ప్రతిపక్షం మైకు లాక్కోవడానికే పరిమితం



కర్నూలు, జనవరి 06, మనం న్యూస్ ః చంద్రబాబు నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం ఎలా ఉందంటే... దృష్టి మళ్లింపు కార్యక్రమమే తప్ప మరొకటి కాదని వైఎస్సార్సీపి కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు బి.వై.రామయ్య అన్నారు. ఐదోసారి జన్మభూమి మా ఊరు కార్యక్రమం పేరుతో చంద్రబాబు మరో మోసానికి తెరదీశారన్నారు. జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగేళ్ళుగా రాష్ట్ర వ్యాప్తంగా 19 లక్షల ఇళ్లు, 2 లక్షల రేషన్ కార్డులు, 4 లక్షల పెన్షన్లు ఇస్తానని చెబుతూ వచ్చి, ఇప్పుడు కొత్తగా ఇంటికి మరోక పెన్షన్ ఇస్తామని చెబుతున్నారని, అంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇంతకు ముందు జరిగిన జన్మ భూమి నాలుగు విడుతల్లో ప్రజల సమస్యలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని చంద్రబాబే ఒప్పుకున్నారన్నారు. వైయస్ఆర్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి ముఖ్యమంత్రి చేసిన మోసాలను తెలుపుతున్నారన్నారు. దీనితో ప్రజల నుంచి ప్రతిపక్ష నాయకునికి వస్తున్న మద్దత్తు చూసి బెదిరిన చంద్రబాబు ప్రజలను డైవర్ట్ చేయడానికి జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని తెరమీదకు తెచ్చారని ఆయన అన్నారు. 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి ప్రజలకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించిన తరువాత 2009 ఎన్నికల్లో రేషన్, పెన్షన్ అందుతున్నాయా..?, నేను కట్టించిన ఇంట్లో ఉంటున్నారా..? ఆరోగ్యశ్రీ, 108 సౌకర్యాలు అందుతున్నాయా? నా పాలనలో అన్ని సంక్షేమ పతకాలు అందితేనే మీరు నాకు ఓటు వేసి ఆశీర్వదించండి అని వైయస్ఆర్ ఎన్నికలకు వెళ్లారన్నారు, అలాంటి నేతను ఆదర్శంగా తీసుకొని చంద్రబాబు పరిపాలన సాగించాలన్నారు. కానీ మళ్లీ అబద్ధపు వాగ్దానాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిదేస్తున్నారని మండిపడ్డారు. జన్మభూమి సభల్లో ప్రజలు అధికారులను ఇల్లు, రేషన్, పెన్షన్ రాలేదని నిలదీస్తున్నారన్నారు. గతంలో మేము ఇచ్చిన అర్జీలు బుట్టదాఖలా అయ్యాయని నిలదీస్తున్న పేద ప్రజలను పోలీసులతో బెదిరించి, భయపెట్టి సభ నుంచి పంపించి వేస్తున్నారన్నారు. అందుకే కొందరు బాధిత ప్రజలు, రైతులు ఏకంగా జన్మభూమి సభలలో ఆత్మహత్యా ప్రయత్నాలు కూడా చేస్తున్నారని ఇది అత్యంత బాధాకరమైన అంశమని ఆయన అన్నారు. ఇంతటి దయనీయంగా పాలన చేస్తూ.. ప్రజలను మోసం చేయడం ధర్మమా చరిద్రబాబూ అని బివై రామయ్య నిలదీశారు. అంతేకాకుండా చంద్రబాబు చేసే తప్పులకు అధికారులను భాద్యులను చేస్తూ వారిని ఇబ్బందుల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే జిల్లాలో మూడు లక్షలకు పైగా జన్మభూమి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతుంటే... గడచిన నాలుగు రోజుల్లో ఇప్పటికే అధికారిక లెక్కల ప్రకారం 40వేలకు పైగా సమస్యలు వచ్చాయంటే జన్మభూమి కార్యక్రమం ముగిసే సరికి సగటున లక్ష అర్జీలు వచ్చే అవకాశం ఉంది. మరి వీటిని పరిష్కారించాలంటే మరో ఐదేళ్లు కావాలా చంద్రబాబు గారు అంటూ సూటిగా ప్రశ్నించారు. కుదిరితే బుజ్జగింపులు, లేకపోతే బెదిరింపులు అన్నట్టుగా ఉంది చంద్రబాబు పాలన తీరు అని ఆయన దుయ్య బట్టారు. ప్రతిపక్షం అంటే లెక్కేలేదు... ప్రజాస్వామ్య బద్దంగా ప్రతిపక్ష పార్టీకి కానీ, ప్రతిపక్ష నాయకునికి కానీ, అదే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు కనీస మర్యాద ఇవ్వలేని చంద్రబాబు నా అంత అనుభవం ఉన్నవాడు లేఢని గొప్పలు చెప్పుకోవడం ఆయనకే చెల్లిందని చంద్రబాబుని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన విమర్శించారు.

హద్దులు దాటుతున్న చంద్రబాబు వికృత ప్రవర్తన.. నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య

రాష్ట్రంలో చంద్రబాబు గెట్లెత్తిన అన్ని ప్రాజెక్టులను ప్రారంభించింది, వాటికి నిధులు కేటాయించి పనులు దాదాపు పూర్తి చేసింది దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి మాత్రమే అన్న వాస్తవాన్ని చంద్రబాబు ఎందుకు ఒప్పులేకపోతున్నారో అర్థం కాని పరిస్థితి అని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా చేసిన తప్పులు ప్రజల ముందు ఒప్పుకొని నాలుగు మంచి పనులు చేసి ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని, ప్రజల పట్ల విశ్వాసం గా ఉండాలని హితవు పలికారు వైఎస్సార్సీపి నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య. చంద్రబాబు 40 ఏళ్ళ అనుభవంలో ప్రజలను ఓట్లు అడిగే విధానం కూడా తెలియదా అని ఎమ్మెల్యే ఐజయ్య ప్రశ్నించారు. ప్రజలు తనకు ఓట్లు వేయకపోతే సిగ్గుపడాలన్న చంద్రబాబు మొదట తాను సిగ్గుపడాలని ఆయన అన్నారు.ప్రజా సంకల్ప యాత్రలో జగన్ మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి హడలి పోతున్న చంద్రబాబు నాయుడు తాను ముఖ్యమంత్రిని అన్న విషయం మరచి వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

సీఎం సభ ఏర్పాట్లు పూర్తి

సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అధికారులు, ఎమ్మెల్యే



పనులను పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

ఆత్మకూరు టౌన్, జనవరి 06 (మనం న్యూస్) ః సిద్ధాపురం ఎత్తి పోతల పథకాన్ని ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు వస్తున్న సందర్భంగా సిద్ధాపురం చెరువు సమీపంలో జరుగు సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఏర్పాట్లను కలెక్టర్ సత్య నారాయణ, ఎస్పీ గోపీనాథ్ జెట్టి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం పరిశీలించారు. నేడు మధ్యాహ్నం 12 గంటలకు హెలికాప్టర్ ద్వారా సిద్ధాపురం చెరువు పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుంటారని అధికారులు తెలిపారు. సిద్ధాపురం చెరువు ప్రారంభోత్సవం, ఫైలాన్ ఆవిష్కరణ అనంతరం బహిరంగ సభ జరుగుతుంది. ఆత్మకూరు మండల పరిధిలో సిద్ధాపురం చెరువు ఆయకట్టు గ్రామాల ప్రజలు ఈ ప్రారంభోత్సవాన్ని ఒక పండుగలా జరుపుకుంటున్నారు. దీంతో బహిరంగ సభకు సుమారు 30 వేల మంది ప్రజలు వచ్చిన ఎలాంటి లోటు లేకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేసే విధంగా ఎమ్మేల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుమారు 4 గంటల పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉంటారని ఎమ్మేల్యే తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతం కావడంతో సుమారు 2000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.







(Dwaraka) https://t.me/telugudailynews